
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రంగారెడ్డి
20
శనివారం 6 జనవరి 2018



ఖాతాదారులు ఎక్కడ?



- గ్రామసభలకు మోస్తరుగా హాజరు
- ముగిసిన రెండోవిడత సమావేశాలు
- జిల్లాలో ఖాతాదారులు మొత్తం 4,00,608
- హాజరైంది 1,68,004
- సంతకాలు చేసేందుకు మరింత గడువు

వివరాలు 7లో..

నిధులున్నా.. నిర్లక్ష్యమే!



పుట్టిన ప్రతి మనిషి గిట్టక తప్పదు.. ఇది ప్రకృతి ధర్మం.. అయితే చనిపోయాక అంత్యక్రియలు నిర్వహించేందుకు ఆరడుగుల స్థలం కోసం అవస్థలు తప్పడం లేదు. ఉమ్మడి జిల్లాలో అనేక గ్రామాల్లో కొన్ని వర్గాల వారికి శ్మశానవాటికలు లేవు. చనిపోయిన వారిని ఖననం చేసేందుకు స్థలాలు కరువయ్యాయి. అనేక ప్రాంతాల్లో శ్మశాన వాటికలు లేక రాత్రి వేళ గుట్టుచప్పుడు కాకుండా ఖననం చేస్తున్నారు. ఉన్న శ్మశాసన వాటికల్లో సౌకర్యాలు లేవు. జిల్లాలో 415 శ్మశాన వాటికలు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించగా ఇప్పటి వరకు 138 మాత్రమే మంజూరు చేశారు. ఇందులో ఒక్కటే పూర్తి చేశారు.

19 లో

శ్మశానవాటికల నిర్మాణంపై అలసత్వం ● అడుగు ముందుకు పడని పనులు ● ఉమ్మడి జిల్లాలో నిర్మాణాల లక్ష్యం 576 ● నిధులు మంజూరైంది 280 ● పూర్తయింది ఒక్కటే

“ వ్యాపార కోణంతోనే ఇందంతా..



జాతీయ మృగ వని పార్కు చుట్టూ 5 కిలో మీటర్ల పరిధిలో ఎకో సెన్సిటీవ్ జోన్ ఏర్పాటు వెనుక పెద్దకుట్ర ఉంది. శంషాబాద్ చుట్టు పక్కల వేల ఎకరాల భూములు కొనుగోలు చేసిన పెద్దలు తమ ప్రాంతంలో భూములకు ధరలు రాకపోవడంతో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ గ్రామాలను టార్గెట్ చేశారు. ఇక్కడ ఆంక్షలు విధిస్తే శంషాబాద్‌లోని భూములకు ధర పెరుగు తుందనే ఇదంతా చేస్తున్నారు. వ్యాపార సామ్రాజ్య విస్తరణకు అధికారులను, కేంద్రాన్ని పావులుగా వాడుకుంటున్నారు. ఏకో జోన్ ఏర్పాటు చేయడానికి వనస్థలిపురంలో కూడా జింకలు పార్కు ఉంది. దీన్నే ఎందుకు ఎంచుకున్నట్లు? ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా నోటి ఫికేషన్ విడుదల చేయడం ఏమిటీ?.. తక్షణమే ఈ నిర్ణయాన్ని ఉపసంహరిం చుకోవాలి. శివారు ప్రాంత ప్రజలకు అన్యాయం జరిగితే సహించేది లేదు.

- రేవంత్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నేత, కొడంగల్ ఎమ్మెల్యే ”

జనాగ్రహం

ఎకో సెన్సిటీవ్‌జోన్‌పై స్థానికుల ఆందోళన ● తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్

చిలుకూరులోని మృగవని పార్కు చుట్టూ ఎకో సెన్సిటివ్ జోన్ ఏర్పాటు చేయాలనే కేంద్ర అటవీ శాఖ నిర్ణయంపై తీవ్ర వ్యతిరేకత పెల్లుబుకుతోంది. ఈ ప్రాంత అభివృద్ధిని కుంటు పడేలా చేయాలనే నోటిఫికేషన్ విడుదల చేశారని చుట్టు పక్కల గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యాపార కోణంలోనే కుట్రలు జరుపుతున్నారని, ఈ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని స్థానిక ప్రజాప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు. లేకుంటే ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరిస్తున్నారు.

7 లో



ఎయిర్‌పోర్ట్‌లో బంగారం పట్టివేత

మహిళ వద్ద 353 గ్రాములు స్వాధీనం



-వార్త 3లో..

25 ఏళ్ల తర్వాత కుటుంబీకుల చెంతకు..



యాచారం పోలీసుల సమక్షంలో చున్నీమియాను కుటుంబీకులకు అప్పచెబుతున్న అన్నంసేవాసమితి సభ్యులు, సీఐ

- ఖమ్మం జిల్లాలో చెత్తకుప్పలో ఉన్న చున్నీమియాను చేరదీసిన అన్నంసేవాసమితి సభ్యులు
- సేవాసమితికి కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు

వివరాలు 19లో..

ఆంధ్రజ్యోతి / ఇంటర్వ్యూ

ఉపాధి హామీతో గ్రామాల్లో మౌలిక వసతులు

- ఈ పథకం కింద పలు పనులు చేపట్టాలని జిల్లా యంత్రాంగం నిర్ణయం
- మేడ్చల్ జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి కౌటిల్య



కీసర రూరల్ : ఉపాధి హామీ పనులతో గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా గ్రామాల్లో చేపట్టాల్సిన పనులు గుర్తించి బడ్జెట్‌ను రూపొందిస్తోంది. ఈమేరకు డీఆర్‌డీవో అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలోని గ్రామీణ మండలాల్లో ఈ పథకం కింద కేవలం మరుగుదొడ్ల నిర్మాణం, హరితహారం, ఇంకుడు గుంతల తవ్వకం వంటి పనులను చేపట్టేవారు. జిల్లాల పునర్విభజనలోనూ మేడ్చల్ జిల్లా గ్రామీణ ప్రాంతంతో పాటు సెమీఅర్బన్, అర్బన్ ప్రాంతాలను కలుపుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కొత్తగా ఏర్పడిన జిల్లాల్లో ఈ పథకం కింద పలు పనులు చేపట్టాలని జిల్లా యంత్రాంగం నిర్ణయం తీసుకుంది. జిల్లాలో చేపడుతున్న పనులపై జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి 'ఆంధ్రజ్యోతి'కి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

ఈ పథకం కింద కూలీలకు 100 రోజుల పనిదినాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. జిల్లాలో మొత్తం 77 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటిలో కీసర మండలంలో 12 గ్రామ పంచాయతీలు, శామీర్‌పేట్‌లో మండలంలో 24, మేడ్చల్‌లో 16, ఘట్‌కేసర్‌లో 21 కుత్బుల్లాపూర్ మండలంలో 6, బాచుపల్లిలో 2, దుండిగల్ గండి మైసమ్మలో 4 వరకు గ్రామ పంచాయతీలు ఉన్నాయి. 2018-19 సంవత్సరంలో 4,41,400 పనిదినాలు కల్పించడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. జిల్లాలో మొత్తం 2,982 శ్రమశక్తి సంఘాలు ఉండగా, ఈ సంఘాల్లో 4,414 మంది కూలీలు ఉన్నారు. నెలవారీగా ఎంతమందికి ఉపాధి కల్పించాలన్న దానిపై ప్రణాళికను రూపొందిస్తున్నాం. జిల్లాలో భూగర్భ జలాల పెంపుకు సమగ్ర వాటర్‌షెడ్ పనులు చేపడుతున్నాం.

గ్రామాల్లో అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములను చేసి ఎస్సీ, ఎస్టీ, సన్న, చిన్నకారు రైతుల బంజరు భూముల అభివృద్ధి పనులు చేస్తున్నాం. కొత్తగా పంట కాల్వలను తీయటం, ఫీడర్ కాల్వల్లో, పంట కాల్వల్లో పూడిక తీయుట వంటి పనులు చేపట్టనున్నారు. పశువులకు నీటి తొట్లు, తాగునీటి పైపులైన్లు, మినీవాటర్ ట్యాంకులు, ఆర్వోప్లాంట్లు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. సహజ వనరుల కింద నీటి నిల్వ కందకాలు, మట్టికట్టలు, విడి రాళ్ళ కట్టుట, ఫారంపాండ్లు, ఊటకుంటలు, చెక్‌డ్యాంలు, పశువుల పాకల నిర్మాణం, కోళ్లఫారాలు, ఫిట్‌లను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం. ఉత్పాదక పెంపు కింద వ్యవసాయ, పశుసంవర్ధక, ఉద్యానవన, మత్స్యశాఖ తదితర సంఘాలకు కొంత రుణాన్ని కూడా అందజేస్తున్నాం. చేపల ఉత్పత్తి కుంటల నిర్మాణం, మైనర్ ఇరిగేషన్ కాలువల్లో పూడికతీత, మంచినీటి చెరువులు, పూడికతీత పనులు చేపడుతున్నాం



హరితహారంలో మొక్క నాటుతున్న యువకులు (ఫైల్)

సమాజ హితమే లక్ష్యం.. సేవే మార్గం..

- సమష్టి కృషితో ముందుకు సాగుతున్న యువకులు..
- సేవా కార్యక్రమాలతో ఆదర్శం
- ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్న నవ సమాజ్ నిర్మాణ్ అసోసియేషన్ యువజన సంఘం

యూత్

మంచాల : సమాజ హితమే లక్ష్యంగా ఆ యువకులు సమష్టి కృషితో ముందుకు సాగుతున్నారు. సేవా కార్యక్రమాలతో పాటు ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్న ఎల్లమ్మతండా నవసమాజ్ నిర్మాణ్ అసోసియేషన్‌పై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం.. రంగారెడ్డి జిల్లా మంచాల మండల పరిధిలోని ఎల్లమ్మతండాకు చెందిన యువకులు యువజన సంఘంగా ఏర్పడి 2012 సంవత్సరంలో నవసమాజ్ నిర్మాణ్ అసోసియేషన్ పేరిట నామకరణం చేసుకున్నారు. మొదట్లో ఆటపాటలకే పరిమితమైన ఈ సంఘం సమాజం కోసం ఏదైనా చేసి ప్రత్యేకతను చాటాలనుకున్నారు. యువజన సంఘంలో అంతా చదువుకున్న యువకులే కావడంతో గ్రామంలో మొదటగా లైబ్రరీ ఏర్పాటు చేయించి దినపత్రికలు, కాంపిటీషన్ పుస్తకాలను అందుబాటులోకి తెచ్చుకున్నారు. అ తర్వాత గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలిచారు. ఇంతటితోనే వీరి ప్రయాణం ఆపకుండా గ్రామంలో నెలకొన్న సమస్యలపై దృష్టిపెట్టారు. ఈ క్రమంలోనే గ్రామంలో ఏ సమస్య ఉన్నా అధికారులు, ప్రజాప్రతినిధులను కలుస్తూ పరిష్కారానికి చొరవ చూపారు. గాడివంపువాగు ప్రాజెక్టు కోసం ఉద్యమం, అవినీతిపై పోరాటం, అక్రమ ఇసుక తరలింపుపై ఉద్యమం, రాష్ట్రవ్యాపిత సంచలనంగా గుర్తింపు పొందిన ప్రేమికుడి కోసం యువతి మౌనదీక్షకు మద్దతు పలకడం గుర్తింపును తీసుకువచ్చాయి. వీరు చేస్తున్న సేవలకుగాను సంఘం సభ్యులకు పలుమార్లు అవార్డులు తీసుకువచ్చాయి. అంతేగాక వీరి సేవానిరతికి సర్వత్రా ప్రశంసలు లభించాయి.

గాడివంపు వాగు ప్రాజెక్టు కోసం నిరాహార దీక్ష

ఎల్లమ్మతండా సమీపంలో గాడివంపువాగు ప్రాజెక్టు నిర్మాణం కోసం సమైక్య రాష్ట్రంలో ఇద్దరు మంత్రులు శిలాఫలకాలు ఆవిష్కరించినా ఒక్క అడుగు ముందుకు పడలేదు. ఈ ప్రాజెక్టు నిర్మాణం జరిగితే పరీవాహక గిరిజన గ్రామాలన్నింటికీ సాగు నీటిని అందించే పరిస్థితి ఏర్పడుతుంది. పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యపై నవసమాజ్ నిర్మాణ్ అసోసియేషన్ ఉద్యమించి స్థానిక తహసీల్దారు, ప్రజాప్రతినిధులు మొదలుకొని కలెక్టర్ దాకా వినతిపత్రాలు సమర్పించి సమస్య తీవ్రతను వివరించారు. అంతేగాక ప్రాజెక్టు నిర్మాణం కోసం నిరాహార దీక్షలు సైతం చేశారు. వీరి ఆందోళనకు తోడు టీడీపీ, సీపీఎంలకు చెందిన నేతలు, స్థానిక ఎమ్మెల్యే చొరవతో ఈ ప్రాజెక్టు నిర్మాణం అంశంపై కదలిక వచ్చింది.



శ్రమదానం చేస్తున్న యువకులు (ఫైల్)

యువతి మౌనదీక్షకు బాసట..

ఎల్లమ్మతండాలో ప్రేమించిన ప్రియుడి కోసం సుజాత మౌనదీక్ష అప్పట్లో రాష్ట్రవ్యాపిత సంచలనంగా మారింది. ప్రియుడి ఇంటి ముందు ఏడాది పాటు వంటావార్పు చేసుకుని ఆందోళన చేసింది విదితమే. సుజాత న్యాయపోరాటానికి నవసమాజ్ నిర్మాణ్‌కు చెందినయువకులు చివరిదాకా బాసటగా నిలిచి పోరాడారు.

అవినీతి, ఇసుక మాఫియాపై పోరాటం

అధికార యంత్రాంగంలో పేరుకుపోయిన అవినీతి, ఇసుకమాఫియాపై యువజన సంఘం సభ్యులు చేసిన పోరాటం గుర్తింపు తీసుకువచ్చాయని చెప్పవచ్చు. 2015లో వ్యవసాయ శాఖ అధికారిని అవినీతిశాఖకు పట్టించింది నవసమాజ్ నిర్మాణ్ అసోసియేషన్‌కు చెందిన వ్యవస్థాపక అధ్యక్షుడు సపావట్ దేవ్‌రాం. ఇంకా గ్రామ సమీపంలోని కండరాయి చెరువుకు వచ్చే వాగులో ఇసుక అక్రమ తరలింపును అడ్డుకోవడంలో యువజన సంఘం సభ్యులు నిరంతరంగా శ్రమిస్తున్నారు. ఎప్పటికప్పుడు రెవెన్యూ అధికారులు, పోలీసులకు సమాచారం ఇస్తూ సహకరిస్తున్నారు. చేపట్టాల్సిన పనులపై పూర్తిస్థాయి నివేదికను రూపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.



సంఘ సేవలోనే తృప్తి..

ఎంటెక్ పూర్తిచేసి ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాను. జనం కోసం ఏదైనా చేయాలని ముందు నుంచి అనిపించేది. మొదట్లో శ్రమదానం, క్రీడా పోటీలు నిర్వహించేవారం. ఇంకా ఏదైనా చేయాలనిపించింది. అప్పటి నుంచి ప్రజాసమస్యలపై గళమెత్తుతున్నాం. సమాజ సేవలోనే తృప్తి కలుగుతోంది. ప్రజాసమస్యలపై పోరాటంలో అందరూ కలిసి పనిచేయాలని యువజన సంఘంగా ఏర్పడ్డాం.

-సపావట్ దేవ్‌రాం, వ్యవస్థాపక అధ్యక్షుడు



సెలవు దినాల్లో స్నేహితులకు తోడుంటా..

ఊరికోసం సేవ చేయాలంటే ఇష్టం. విద్యార్థి దశ నుంచే సేవా కార్యక్రమాల్లో పాల్గొనేవాణ్ణి. ఇప్పుడు ఉద్యోగం వచ్చింది. అయినా ధ్యాస అంతా ఊరిమీదే. అందుకే సెలవుదినాల్లో తోటి స్నేహితులతో కలిసి సమాజసేవలో పాల్గొంటున్నాను.

-దేవేందర్,
పోలీస్ కానిస్టేబుల్

భక్తి

భక్తుల కొంగుబంగారం... పరిగి వెంకన్న

పరిగి: వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని బాలాజీనగర్‌లో వెలసిన శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలోని వెంకన్న భక్తులు కోరిన కోర్కెలు తీర్చే వెంకన్నగా ప్రసిద్ధి చెందారు. విశాలమైన ప్రదేశంలో నిర్మించిన దేవాలయం 30 ఏళ్ళు పూర్తి చేసుకుంది. ప్రతి ఏడాది స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగవైభవంగా నిర్వహిస్తారు. గత ఏడాది కోటి రూపాయల వ్యయం తో దేవాలయ నిర్మాణాన్ని పునరుద్ధరించారు. అలాగే ప్రాంగణంలో వినాయకుడు, ఆంజనేయస్వామి, నాగుల ఆలయాలను కూడా నిర్మించారు. లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో విశాలమైన ప్రదేశంలో తిరుమల తిరుపతి దేవస్థానం వారు కల్యాణ మండపాన్ని నిర్మించారు. ఈ కల్యాణ మండపాన్ని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు ఆశ్రయంగా ఉపయోగించుకుంటారు. భక్తులు కోరిన కోర్కెలు తీర్చే వెంకన్నగా పేరుగాంచిన ఈ దేవాలయానికి వేలాదిమంది భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. ఈ దేవాలయం పునరుద్ధరణ తర్వాత నిత్యపూజలకు భక్తుల సంఖ్య బాగా పెరిగింది.



రేషన్ డీలర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- వికారాబాద్ జిల్లా రేషన్ డీలర్ల సంఘం గౌరవ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి



పరిగి: రేషన్ డీలర్లకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలి. ప్రస్తుతం కొనసాగుతున్న కమీషన్ పద్ధతిలో చెల్లింపులు తొలగించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వేతనాలు ఇవ్వాలి. రేషన్ దుకాణాల్లో ఈ-పాస్ మిషన్‌లు, ఎలాక్ట్రానిక్ కాంటాలు ఏర్పాటు చేయటం మంచి నిర్ణయమే. రేషన్ దుకాణం నిర్వహణకు ప్రతి నెల రూ.5 వేలకు పైగా ఖర్చు చేయాల్సి వస్తోంది. రేషన్ దుకాణ దారులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రూ.20 వేలు చెల్లించాలి. దుకాణ కిరాయి, పనిచేసే కార్మికుడి వేతనం ప్రభుత్వమే భరించాలి. ఎలాంటి లాభాపేక్ష లేకపోయినా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య అనుసంధానకర్తగా పనిచేస్తున్నాం. ఉద్యోగ భద్రత కల్పించాల్సిందిపోయి తొలగించే ఆలోచనకు నేను పూర్తిగా వ్యతిరేకం. రేషన్ డీలర్ల సమ్మెతో ప్రభుత్వం కొంత వెనక్కి తగ్గిందని భావిస్తున్నాను. బియ్యంతోపాటు, మిగతా అన్ని రకాల సరుకులను రేషన్‌షాపుల ద్వారా సరఫరా చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

నిధులున్నా నిర్లక్ష్యమే..

శ్మశానవాటికల నిర్మాణంపై అలత్వం

అడుగు ముందుకు పడని పనులు

ఉమ్మడి జిల్లాలో లక్ష్యం 576

నిధులు మంజూరు 280

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి)

ఉమ్మడి జిల్లాలో అనేక గ్రామాల్లో కొన్ని వర్గాల వారికి శ్మశానవాటికలు లేవు. చనిపోయిన వారిని ఖననం చేసేందుకు స్థలాలు కరువు. జిల్లాలోని అనేక ప్రాంతాల్లో శ్మశాన వాటికలు లేని కారణంగా పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. ఉన్న శ్మశాన వాటికల్లో సౌకర్యాలు లేవు. దీన్ని దృష్టిలో పెట్టుకునే కేంద్రం జాతీయ ఉపాధి హామీపథకం కింద గ్రామానికి ఒకటి చొప్పున శ్మశాన వాటికలను మంజూరు చేయాలని భావించింది. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలోని పలు మండలాల్లో ప్రభుత్వ భూములు ఉన్న చోట రెవెన్యూ అధికారులు స్థలాలను ఎంపిక చేశారు. స్థల ఎంపికతో అక్కడ ఉపాధిహామీ పథకం ద్వారా శ్మశాన వాటికలు మంజూరు చేసింది. ఉమ్మడి జిల్లాలో మొత్తం 576 శ్మశాన వాటికలు నిర్మించాలని లక్ష్యంగా నిర్ణయించగా ఇందులో 280 శ్మశాన వాటికల నిర్మాణానికి రూ. 28 కోట్ల నిధులు మంజూరు చేశారు. అయితే ఇప్పటి వరకు వీటిలో ఒక్కటి మాత్రమే పూర్తయింది. అది కూడా మంచాలలో పూర్తి చేశారు. ఇంకా 35 చోట్ల పనులు చేపట్టారు. ఇవి ఎన్నాళ్లకు పూర్తవుతాయో కూడా తెలియదు. ఇదిలా ఉంటే రంగారెడ్డిజిలాలో మొత్తం 415 శ్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టగా ఇందులో 138 మంజూరు చేశారు. ఒక్కో శ్మశాన వాటికకు రూ. 10లక్షల చొప్పున నిధులు మంజూరు చేశారు. ఇలా జిల్లాకు రూ. 13.8 కోట్లు మంజూరయ్యాయి. అయితే ఆయాశాఖల మధ్య సమన్వయం లేక ఈ పనులు ముందుకు సాగడం లేదు, ఇప్పటి వరకు జిల్లాలో కేవలం ఒక్క శ్మశాన వాటిక మాత్రమే పూర్తి చేయడం గమనార్హం. ఇంకా 31 చోట్ల పనులు పురోగతిలో ఉన్నాయి. చాలా మండలాల్లో అరకొర పనులు మాత్రమే మొదలయ్యాయి. చేవెళ్ల, కందుకూరు, రాజేంద్రనగర్, షాబాద్, శంషాబాద్, శంకరపల్లి మండలాలు ఇంత వరకు ఒక్క చోట కూడా పనులు మొదలు పెట్టలేదు. ఇదిలా ఉంటే వికారాబాద్ జిల్లాలో 149 గ్రామాల్లో శ్మశాన వాటికలు నిర్మించాలని లక్ష్యంగా నిర్ణయించగా ఇప్పటి వరకు 133 మంజూరు చేశారు. ఇందులో ఒక్కటీ పూర్తి కాలేదు. కేవలం నాలుగు చోట్ల మాత్రమే పనులు చేపట్టారు. అలాగే మేడ్చల్ జిల్లాలో 12 నిర్మించాలని లక్ష్యంగా నిర్ణయించగా ఇప్పటి వరకు 9 మంజూరు చేశారు,. ఇందులో ఒక్క చోట కూడా పనులు చేపట్టలేదు.



జాపాలలో వీరశైవుల శ్మశానవాటిక

ఏఏ పనులు చేపడతారు?

ఈ నిధులతో ఆఫీసు రూమ్‌తో పాటు స్టోర్‌రూమ్ నిర్మిస్తారు. అలాగే మృతదేహాన్ని దహనం చేసేందుకు రెండు ప్లాంట్లు, దహన సంస్కారాలకు వచ్చిన వారికోసం ఒక షెడ్ నిర్మాణం చేపడతారు. మహిళలకు, పురుషులకు వేర్వేరుగా టాయ్‌లెట్స్ నిర్మాణం చేస్తారు. అలాగే ఒక రేజ్ ప్లాట్‌ఫాం, సింటెక్స్, సోలార్ లైటింగ్ ఏర్పాటు చేయాలి.

మృత్యువాత పడ్డారంటే అంత్యక్రియలకు రభసే..

ఇబ్రహీంపట్నం : 17 ఏళ్లుగా వారి శ్మశానవెతలు తీరడంలేదు. ఆ వర్గంలో ఎవరైనా మృత్యువాత పడ్డారంటే అంత్యక్రియలకోసం ఆ రోజంతా రభస జరగాల్సిందే. లేకుంటే అంత్యక్రియలు నిర్వహించలేని పరిస్థితి. మంచాల మండల పరిధి జాపాలలో వీరశైవుల శ్మశానవాటిక స్థలంపై సమస్యగా మారింది. జాపాలలో వీరశైవులు 20 కుటుంబాల వరకు ఉంటారు. ఈ వర్గంలో ఎవరైనా మరణస్తే వీరి పూర్వీకుల నుంచి మంచాల వెళ్లే దారి పక్కన అంత్యక్రియలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఇది పట్టా భూమి కావడంతో తదనంతర కాలంలో భూముల రేట్లు పెరగడం, క్రయవిక్రయాలతో శ్మశానవాటిక ఉన్న ప్రదేశం చేతులు మారింది. ప్రస్తుత పట్టాదారు తన భూమిలో ఖననం వద్దంటూ పేచీ పెడుతున్నారు. దీంతో అంత్యక్రియల నిర్వహణ సమస్యగా మారుతూ వస్తోంది. 2002 నుంచి ఈ సమస్య మరింత జఠిలమై మృతదేహాల ఖననం తలనొప్పిగా తయారైంది. దీంతో గ్రామ పరిదిలో మరో ప్రభుత్వ స్థలంలో అంత్యక్రియలకోసం ప్రయత్నించినా సమీప వర్గాలనుంచి తీవ్రవ్యతిరేకత ఎదురైంది. ఇక చేసేదేమీ లేక ప్రతిసారీ అవరోధాలు ఎదుర్కొంటూ ఇదివరకటి శ్మశానవాటికలోనే అంత్యక్రియలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో వీరశైవులు సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తులు చేస్తూవచ్చారు. వీరి సమస్యపై ఆర్‌డీవో కూడా క్షేత్రస్థాయి పరిశీలన జరిపి వెళ్లారు. దీంతో అప్పటి కలెక్టర్ శేషాద్రి స్పందిస్తూ నిర్దేశిత ప్రదేశంలో వీర శైవులకు శ్మశాన వాటిక స్థలం కేటాయించాలంటూ రెవెన్యూ యంత్రాంగానికి ఆదేశాలు పంపారు. కానీ ఇప్పటికీ వీరికి స్థల కేటాయింపు ప్రక్రియ ఎక్కడవేసిన గొంగడి అన్నచందంగా ఉంది.

ఎయిర్‌పోర్ట్‌లో బంగారం పట్టివేత

శంషాబాద్ రూరల్ : విదేశాల నుంచి అక్రమంగా దిగుమతి చేసుకుంటున్న బంగారాన్ని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయ కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. కస్టమ్స్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... హైదరాబాద్‌కు చెందిన ఓ మహిళ జడ్డా నుంచి 353 గ్రాముల బంగారాన్ని చేతికున్న గాజుల్లో పెట్టుకుని వస్తుండగా కస్టమ్స్ అధికారుల తనిఖీలో ఆమెను విచారించగా నేరం అంగీకరించింది. దీంతో అధికారులు బంగారాన్ని సీజ్ చేసి మహిళను విచారిస్తున్నట్లు తెలిపారు. బంగారం విలువ రూ. 11 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. నిందితురాలును నగరంలోని కస్టమ్స్ కార్యాలయానికి తరలించినట్లు చెప్పారు. కేసు విచారణలో ఉందని అధికారులు చెప్పారు.

విద్యుదాఘాతంతో పాడిఆవు దుర్మరణం



యాచారం : విద్యుత్ షాక్‌తో రూ.85వేల విలువైన పాడిఆవు దుర్మరణం పాలైంది. యాచారం మండల పరిధి గున్‌గల్ గ్రామానికి చెందిన అచ్చన బీరప్ప పాడి ఆవు పొలంలో మేస్తుంది. పొలంలో ఉన్న 11కేవీ విద్యుత్ వైర్ ప్రమాదవశాత్తు తెగి ఆవుపై పడింది. దీంతో ఆవు అక్కడికక్కడే దుర్మరణం పాలైంది. సంఘటనా ప్రదేశాన్ని గ్రామ సర్పంచ్ మల్లిఖార్జున్ సందర్శించారు. ప్రమాదానికి గల కారణాలు ట్రాన్స్‌కో అధికారుల దృష్టికి తెచ్చారు.

జిన్నింగ్ మిల్లులో అగ్నిప్రమాదం

మంటలను అదుపుచేసిన కార్మికులు, రూ.50 లక్షల నష్టం



నంది గామ: నంది గామ సమీపంలోని తుల్జాభవాని జిన్నింగ్ మిల్లులో శుక్రవారం రాత్రి అగ్ని ప్రమాదం సంభవించింది. రూ. 50 లక్షల విలువైన పత్తి కాలిపోయి ఉంటుందని కాటన్ మిల్లు యజమాని తెలిపారు. శుక్రవారం రాత్రి కార్మికులు షిఫ్టు దిగే సమయంలో యంత్రాలను నిలుపుదల చేసి, తిరిగి కార్మికులు రాగానే యంత్రాలను స్టార్ట్ చేయడానికి మెయిన్ వేశారు. మెయిన్ నుంచి విద్యుత్ స్పార్క్ వచ్చి మంటలు విస్తరించాయి. క్షణాల్లో మంటలు ఆవరించి పత్తికి భారీ నష్టం జరిగింది. పరిశ్రమలో ఉన్న అగ్నిమాపక సాధనాలతో కార్మికులు చాలా వరకు మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. తరువాత అగ్నిమాపక యంత్రాలు వచ్చి మంటలను ఆర్పివేశాయి.

'పోలీస్ వ్యవస్థలేని సమాజం ఊహించలేం..'

ఆదిభట్ల: వ్యవస్థ నిర్మాణంలో పోలీసుల పాత్ర ఎంతో ఉన్నత మైనదని వారు లేని సమాజం ఊహకు అందని విషయంగా తెలుగు దేశం పార్టీ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు, ఎంపి పటేల్ గూడ సర్పంచ్ పొట్టి రాములు పేర్కొన్నారు. మండల పరిదిలోని ఆదిభట్ల పోలీస్ స్టేషన్‌లో పని చేస్తు ఏఎస్ఐ నుంచి ఎస్ఐగా హబీబ్, ఎస్ఐ నుంచి సిఐగా పదోన్నతి పొందిన కృష్ణం రాజు, స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆర్.గోవింద రెడ్డి, ఎస్ఐలు శ్రీకాంత్ గౌడ్,మోహన్ రెడ్డిని శుక్రవారం సన్మానించారు.

రోడ్డుప్రమాదంలో మృతి చెందిన వ్యక్తులకు మంత్రి నివాళి

షాబాద్ : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తులకు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి నివాళి ఆర్పించారు. శుక్రవారం ఉదయం చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఎమ్మెల్సీ పట్నం నరేందర్ రెడ్డి, సహకార సంఘం చైర్మన్ అవినాష్‌రెడ్డితో కలిసి షాబాద్ మండలంలోని సంకెపల్లిగూడ గ్రామానికి చెందిన మృతులు కాల్వ మాధవ రెడ్డి, సర్ధార్‌నగర్ గ్రామానికి చెందిన మలిపెద్ద పూర్ణచందర్‌రావు మృతదేహాల వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాలర్పించారు. అనంతరం మృతుల కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అంత్యక్రియల్లో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు. వారి వెంట సర్ధార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ శేరిగూడెం వెంకటయ్య, జడ్పీటీసీ లక్ష్మి, ఎంపీపీ జ్యోతి, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు నర్సింగ్‌రావు, నాయకులు మాధుసూధన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మతీన్, వెంకట్‌యాదవ్, మధన్‌గుప్త తదితరులు ఉన్నారు.



సంకెపల్లిగూడలో మాధవరెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి

ఆదివాసుల అభివృద్ధికి ఎస్టీ కమిషన్ కృషి

కమిషన్ సభ్యురాలు మాయా చింతమన్ ఇవంతే

గోపనపల్లి తండా సందర్శన

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్)

దేశంలోని ఆదివాసులను అభివృద్ధి పథంలో నడిపించడానికి ఎస్టీ కమిషన్ అన్ని విధాల కృషి చేస్తుందని ఎస్టీ కమీషన్ సభ్యురాలు మాయా చింతమన్ ఇవంతే అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం ఆమె రంగారెడ్డి జిల్లాలోని గోపనపల్లి తండాను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గిరిజన ప్రజలు ఎక్కువగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తారని, పట్టణాలు అభివృద్ధి చెందడంతో వారు భూములను కోల్పోతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులను అన్ని విధాల ఆదుకోవాలని ఆమె కోరారు. గిరిజనుల పిల్లలకు విద్యను నేర్పించి వారి అభివృద్ధికి తోడ్పడాలని సంబంధిత అధికారులను కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల అభివృద్ధికి ఎన్నో పథకాలను ప్రవేశపెడుతున్నాయని, పథకాలపై తండా వాసులకు అవగాహన కల్పించి వాటిని సద్వినియోగం చేసుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఏమైనా సమస్యలుంటే.. జాతీయ ఎస్టీ కమిషన్‌కు నివేదికను సమర్పించాలని, సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని చెప్పారు. అంతకు ముందు ఆమనగల్లు పాఠశాల విద్యార్థులు నృత్యాన్ని ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన శాఖ డిప్యూటి డైరక్టర్ కల్యాణ్ రెడ్డి, డిప్యూటి కమిషనర్ మమత, రంగారెడ్డి జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రమాదేవి, ఆర్డీవో శ్రీనివాస్, ఏసీపీ రవి కుమార్, హైదరాబాద్ గిరిజన సంక్షేమాధికారి రామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న అధికారులు, ఎస్టీ కమిషన్ సభ్యురాలు

టీఆర్ఎస్‌లో చేరిక

ఆదిభట్ల : రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా టీఆర్ఎస్ ప్రభుత్వం ముదుకు సాగుతుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండల పరిదిలోని పోచారం గ్రామానికి చెందిన యాదవ సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో శుక్రవారం ఎమ్మెల్యే మంచిరెడ్డి సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటి చైర్మెన్ సత్తు వెంకట రమణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వై నిరంజన్ రెడ్డి, పోచారం సర్పంచ్ ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ పీసీ నవీన్‌రెడ్డికి రాష్ట్రస్థాయి అవార్డు



ఆమనగల్లు : ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న మంద నవీన్ రెడ్డికి రాష్ట్ర స్థాయి అవార్డు లభించింది. గుడుంబా, నాటుసారా నిషేధ అమలుకు విశేష కృషి సలిపి, అంకితభావంతో విధులు నిర్వహించినందుకు ఎక్సైజ్ శాఖ నవీన్ రెడ్డిని ఉత్తమ కానిస్టేబుల్‌గా ఎంపిక చేసింది. ఈ మేరకు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ డైరెక్టర్ అకున్‌సబర్వాల్ హైదరాబాద్‌లోని కమిషనర్ కార్యాలయంలో నవీన్‌రెడ్డికి షీల్డ్, ప్రశంసాపత్రం అందజేశారు.



ఘనంగా అయ్యప్ప పడిపూజ

ఆదిభట్ల: మనిషి ఎదుర్కొంటున్న రుగ్మతులకు ఆధ్యాత్మిక మార్గంలో పరిష్కారం లభిస్తుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొత్త అశోక్ గౌడ్ పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని కొంగర కలాన్‌లో శుక్రవారం అయ్యప్ప స్వామి మహా పడి పూజ ఘణంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన 78 మంది అయ్యప్ప స్వాములు ఇరుముడి కట్టుకుని శబరిమల అయ్యప్ప సన్నిధికి బయలుదేరి వెళ్లారు.

చేవెళ్ల


వినతిపత్రం అందజేస్తున్న శ్రీనివాస్‌గౌడ్

'పెద్దవేడుకు అదనపు బస్సులు వేయాలి'

షాబాద్ : పెద్దవేడు గ్రామానికి అదనపు బస్సులు వేయాలని టీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మహేశ్వరం ఆర్టీసీ డిపో మేనేజర్ రవీందర్‌కు వినతిపత్రం అందజేశారు. . దీనికి స్పందించిన డిపో మేనేజర్ ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా బస్సులు వేసేందుకు కృషి చేస్తామన్నారు.

పార్టీలకతీతంగా గ్రామాలాభివృద్ధి

- మండల సర్వసభ్య సమావేశానికి డుమ్మా కొట్టిన అధికారులపై చర్యలు -ఎమ్మెల్యే కాలె యాదయ్య
- చప్పగా సాగిన సమావేశం

చేవెళ్ల : మండల సర్వసభ్య సమావేశానికి హాజరు కాని అధికారులపై కఠిన చర్యలు తీసుకునేలా జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందిస్తామని ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. శుక్రవారం ఎంపీపీ బాల్‌రాజ్ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడు నెలల కోసారి జరిగే మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు సకాలంలో హాజరు కాకపోవడం ఎంతవరకు సమంజసమన్నారు. హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకునేలా జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపించాలని ఎంపీడీవో రత్నమ్మను ఆదేశించారు. మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకుగాను గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నిధులు అందిస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అన్నివర్గాల ప్రజల కోసం, పార్టీలకతీతంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా సమర్ధవంతంగా పనిచేయాలన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యాదయ్య

అంతకుముందు వివిధ శాఖల అధికారులు పలు అంశాలను శాల వారీగా చదివి వినిపించారు. అయితే పలువురు సర్పంచ్‌లు అధికారుల పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. అధికారులు కేవలం మొక్కుబడిగా సమావేశంలో దశల వారీగా తెచ్చిన రిపోర్టును చదివి వినిపించారు. దీంతో సభ్యులు సంతృప్తి చెందలేదు. మొత్తానికి మండల సర్వసభ్య సమావేశం చప్పగా సాగించి ముగించారు.

మండల సర్వసభ్య సమావేశం ఉందని మండల స్థాయి అధికారులు ఇతర శాఖల అధికారులకు వారం ముందుగానే సమాచారం అందించినప్పటికీ అధికారులు డుమ్మాకొట్టారు. ఆలూర్ ప్రాథమిక వైద్యుడు మోహన్, సీడీపీవో కృష్ణవేణి, ఉద్యన శాఖ, ఎక్సైజ్, సెరికల్చర్, సాంఘిక సంక్షేమ శాఖ, ఆర్‌టీసీతో వివిధ శాఖల అధికారులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మీటింగ్ ఉందని తప్పుడు సమాచారం అందించి, సమావేశానికి రాకుండా డుమ్మా కొట్టారని తెలిసింది. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఆర్‌డీవో వేంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ వెంకట్‌రెడ్డి, ఎంపీడీవో రత్నమ్మ, ఏడీఏ దేవ్‌కుమార్, డీఈ రాజేశ్వర్, సర్పంచ్‌లు అనంతరాములుగౌడ్, హన్మంత్‌రెడ్డి, వీరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, జంగారెడ్డి, శ్యామలయ్య, రాంరెడ్డి, జంగయ్య, యాదయ్య, ఎంపీటీసీలు పద్మవసంతం, కావెరిమహేశ్వర్‌రెడ్డి, అంతమ్మ, సుమలత సాయి, నర్సింహ్మారెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ నూతన సీఐ శశాంక్



చేవెళ్ల : శంకర్‌పల్లి పోలీస్ సేష్టన్ నూతన సీఐగా శశాంక్‌రెడ్డి నియమితులయ్యారు. ఈమేరకు శుక్రవారం శంకర్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు.

'రేపు, ఎల్లుండి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు'

షాబాద్ : ఈ నెల 7, 8 తేదీల్లో మండలంలోని కుమ్మరిగూడ గ్రామంలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు పెద్దేటి హరీష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలో పెద్దేటి లక్ష్మీనారాయణ స్మారకార్థం కుమ్మరిగూడ అంగన్వాడీ గ్రౌండ్‌లో 7, 8 తేదీల్లో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పోటీల్లో ఎంట్రీ ఫీజు రూ. 500 ఉంటుందన్నారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.7000, రెండవ బహుమతి రూ.3500 ఇవ్వనున్నట్లు చెప్పారు. ఆసక్తి ఉన్న క్రీడకారులు 9912341176, 9010567248 నంబర్లను సంప్రదించగలరని కోరారు.

'పేదలకు మెరుగైన వైద్యం అందించాలి'

చేవెళ్ల : పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని వార్డెన్‌కు సూచించారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

'కొనసాగుతున్న గాలికుంటు నివారణ టీకాలు'

షాబాద్ : రైతులకు గాలికుంటు నివారణ టీకాలను తప్పకుండా ఇప్పించాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ కార్తీక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సంకెపల్లిగూడ, బోడంపహాడ్, లింగారెడ్డిగూడ, నాగర్‌గూడ తదితర గ్రామాల్లో పశువులకు గాలికుంటు నివారణ టీకాలను ఇచ్చారు.


పశువులకు గాలికుంటు నివారణ టీకాను ఇస్తున్న వైద్యుడు


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఏబీవీపీ మండల కన్వీనర్ మహేష్

9,10 తేదీల్లో క్రీడా పోటీలు

- ఏబీవీపీ మండల కన్వీనర్ మహేష్

షాబాద్ : స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని విద్యార్థులకు షాబాద్‌లో క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు ఏబీవీపీ మండల కన్వీనర్ మహేష్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 9, 10వ తేదీల్లో మండల కేంద్రంలోని పట్నం రాజేందర్‌రెడ్డి మినీ స్టేడియంలో వివిధ పాఠశాలల విద్యార్థులకు మండల స్థాయి క్రీడోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. బాలికలకు కబడ్డీ, ఖోఖో, వ్యాసరచన, బాలురకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తామన్నారు. వివరాలకు 9502728108, 7997252250, 96186543లకు సంప్రదించగలరని కోరారు.

'విద్యార్థులు పట్టుదలతో చదువుకోవాలి'

- అపోలో ఆసుపత్రి ఎండీ సంగీతారెడ్డి

చేవెళ్ల : విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకోవాలని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సతీమణి, అపోలో ఆసుపత్రి ఎండీ సంగీతారెడ్డి తెలిపారు. గురువారం రాత్రి శంకర్‌పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ వసతి గృహం విద్యార్థులకు ఉచితంగా దుప్పట్లను పంపిణి చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీధర్, నాయకులు వాసుదేవ్‌కన్నా తదితరులు ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సంగీతారెడ్డి

పేదల అండ ఎర్రజెండా


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

చేవెళ్ల : పేదలకు ఎర్రజెండా అండగా ఉంటుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.రామస్వామి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయన్నారు. ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. దళితులకు మూడెకరాల భూమిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్‌గౌడ్, నాయకులు సత్తిరెడ్డి, శివయ్య, బాలయ్య, అంజయ్య, రాంరెడ్డి, మల్లేశ్, సుభాన్‌రెడ్డి, మక్బుల్, మంజుల తదితరులు ఉన్నారు.

17న స్కీం వర్కర్ల దేశవ్యాప్త సమ్మె

చేవెళ్ల : ఈనెల 17న స్కీం వర్కర్ల దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ డివిజన్ కార్యదర్శి టి. జంగయ్య తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలన్నారు. స్కీం వర్కర్లకు కనీస వేతనం రూ. 18 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా వివిధ స్కీంలలో పనిచేస్తున్న అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజనం, ఆశ, సర్వశిక్షఅభియాన్, వంటి స్కీంలలో పనిచేసే వారందరినీ కార్మికులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.


నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

న్యాలట సర్పంచ్ శ్రీశైలానికి పితృ వియోగం

- నివాళులు అర్పించిన ఎమ్మెల్యే యాదయ్య

చేవెళ్ల: మండల పరిధిలోని న్యాలట సర్పంచ్ శ్రీశైలానికి పితృవియోగం జరిగింది. శుక్రవారం ఉదయం సర్పంచ్ తండ్రి డీలర్ జంగయ్య (70) అనారోగ్యంతో చనిపోయారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌తో నివాళులు అర్పించారు.

'గ్రామాభివృద్ధికి కృషి'

చేవెళ్ల : శంకర్‌పల్లి గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు సర్పంచ్ శ్రీధర్ తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు కూడా పట్టణాభివృద్ధికి సహకరించాలన్నారు. పారిశుధ్య విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యా బోధన జరుగుతుందన్నారు. మంచిఫలితాలు సాధించేందకు ఉపాధ్యాయులు విద్యార్థులకు మరింతగా పాఠాలు బోధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వాసుదేవ్‌కన్నా, ఉపాధ్యక్షుడు దుర్గాప్రసాద్, వార్డు సభ్యుడు మధు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. శుక్రవారం శంకర్‌పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలోని విద్యార్థులకు ఉచితంగా ఐడీ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈవో రాములు, వార్డు సభ్యుడు మధు, వాసుదేవ్‌కన్నా, శ్రీధర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.


విద్యార్థులతో సర్పంచ్ శ్రీధర్



ఏసీబీ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా రామలింగారెడ్డి

ఆమనగల్లు : ఆమనగల్లు ఎస్ఐగా పనిచేస్తున్న ఎల్లపురెడ్డి రామలింగారెడ్డికి పదోన్నతి లభించింది. ఏసీబీలో సీఐగా రామలింగారెడ్డిని బదిలీ చేయడంతో శుక్రవారం ఆయన ఆమనగల్లు ఎస్ఐ విధుల నుంచి రిలీవ్ అయ్యారు. ఆయనను పోలీస్ అధికారులు, సిబ్బంది అభినందించి సత్కరించారు. 20 నెలల తన పదవీ కాలంలో శాంతి భద్రతల పరిరక్షణ, చోరీల నియంత్రణకు సహకరించిన మండల ప్రజలు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

'పరిశుభ్రతతోనే ఆరోగ్యం'



పరిసరాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించినప్పుడే ఆరోగ్యవంతమైన జీవనం కొనసాగించవచ్చని ఎంపీపీ లక్ష్మీదేవిరఘురాములు, జడ్పీటీసీ సభ్యుడు పద్మ నర్సింహ, తహసీల్దార్ ఆర్.పి.జ్యోతిలు అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం ఆరోగ్య పరిశుభ్రతపై విద్యార్థినిలకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థినిలకు ఆరోగ్య కిట్లను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ కస్తూర్బా విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించి రోగాలు దరిచేరకుండా చూసుకోవాలన్నారు. ఎంఈవో సర్దార్‌నాయక్, ఎస్ఓ గీత, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు. -(తలకొండపల్లి)

పదోన్నతి పొందిన ఎస్ఐకి సత్కారం



శ్రీకాంత్‌గౌడ్‌ను సత్కరిస్తున్న బీసీ సంఘం నాయకులు

కడ్తాల్ : కడ్తాల ఎస్ఐగా పనిచేసి ఇటీవల బదిలీ అయిన శ్రీకాంత్‌గౌడ్ సీఐగా పదోన్నతి పొందారు. ఈ నేపథ్యంలో శుక్రవారం బీసీ సంఘం నాయకులు ఆయనను పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందించారు. కడ్తాల మండలానికి ఎస్ఐగా ఆయన అందించిన సేవలను నాయకులు కొనియాడారు. నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన సుందరయ్యను కూడా సన్మానించారు. ఉమ్మడి మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు లాలోకోట నర్సింహగౌడ్, బీసీ సంఘం నాయకులు వెంకటేశ్, రాజేందర్ గౌడ్, రాజు యాదవ్, రాజేశ్, మహేశ్, భాను, ఎఎస్ఐ సీతారాం రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

రేపు టీ-మాస్ సమావేశం

మాడ్గుల : మాడ్గులలో ఈనెల 7న టీ-మాస్ ఆవిర్భావ సభ నిర్వహిస్తున్నట్లు టీ-మాస్ జిల్లా కార్యదర్శి జగన్ శుక్రవారం ఒకప్రకటనలో తెలిపారు. సభకు టీ-మాస్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు జే.బి.రాజు, రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. మండలంలోని టీ-మాస్ నాయకులు, కార్యకర్తలు విధిగా సభకు హాజరై విజయవంతం చేయాలని జగన్ కోరారు.



క్యామ మల్లేశ్‌కు జన్మదిన శుభాకాంక్షలు

డీసీసీ అధ్యక్షుడు క్యామ మల్లేశ్ జన్మదినం సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో పట్టణ బ్లాక్ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి లక్ష్మీనరసింహారెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. శ్రీనివాస్‌రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, బాలకృష్ణ, రాజు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. -(ఆమనగల్లు)

ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడతాం

» టీ-మాస్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు నాగయ్య

ఆమనగల్లు : ప్రజాస్వామ్య ముసుగులో ముఖ్యమంత్రి కేసీఆర్ సాగిస్తున్న నియంత పాలనకు అడ్డుకట్ట వేసేందుకు కుల, ప్రజా, కార్మిక, విద్యార్థి, యువజన సంఘాలు ఏకం కావాలని టీ-మాస్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు నాగయ్య పిలుపు నిచ్చారు. 2019 ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు టీ-మాస్ యే ప్రత్యామ్నాయమని ఆయన పేర్కొన్నారు. ప్రజలంతా ఏకమై ప్రజావ్యతిరేక కేసీఆర్ సర్కార్‌ను గద్దెదించాలని కోరారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో శుక్రవారం టీ-మాస్ ఆవిర్భావ సభ నిర్వహించారు. నాగయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండలం లోని వివిధ కుల, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో సభకు తరలి వచ్చారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి మహేశ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాగయ్య మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను సీఎం కేసీఆర్ విస్మరించి అప్రజాస్వా మికంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రజా ఉద్యమాలను టీఆర్ఎస్ ప్రభుత్వం కాలరాస్తుందని ఆయన మండిపడ్డారు. అన్ని కులాల, వర్గాల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే టీ-మాస్ ఆధ్వర్యం లో ప్రజాఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని నాగయ్య హెచ్చరించారు. గ్రామగ్రామాన టీ-మాస్ సభలు నిర్వహించి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడతామని తెలిపారు. టీ-మాస్ జిల్లా కన్వీనర్ సామేల్, స్టీరింగ్ కమిటీ సభ్యులు భూపాల్, జగదీశ్, రైతు సంఘం నాయకులు మధుసూదన్‌రెడ్డి, ప్రజా సంఘాల కన్వీనర్ శివశంకర్, ఆయా సంఘాల నాయకులు సుదర్శన్, దశరథం, సత్యం యాదవ్, కృష్ణయ్య, పర్వతాలు, రమేశ్, మల్లేశ్, సాయి లు, శంకర్, దినేశ్, సురేశ్, శివప్రసాద్, రేవల్లి రాజు, శ్రీశైలం, మహేశ్, గోజి, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాగయ్య

భూ పరిహారం చెల్లించాలని బీజేపీ నిరసన



ర్యాలీని ప్రారంభిస్తున్న జడ్పీటీసీ కండె హరిప్రసాద్

ఆమనగల్లు : కెఎల్ఐ కాల్వల నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయమైన పరిహారం అందించాలని కోరుతూ పట్టణంలో శుక్రవారం బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం ఎదుట బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కండె హరిప్రసాద్ మోటార్ సైకిల్‌ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ప్రధాన రహదారుల మీదుగా మార్కెట్ యార్డ్ వరకు బీజేపీ, ఆచారికి అనుకూలంగా నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగించారు. అనంతరం కల్వకుర్తి ఆర్డీవో కార్యాలయం ముందు పట్టణానికి చెందిన బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తల్లోజు ఆచారి చేపట్టిన నిరాహార దీక్ష కార్యక్రమానికి బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. రైతులకు న్యాయమైన పరిహారం అందించే వరకు పోరాటం కొనసాగిస్తామని హరిప్రసాద్ హెచ్చరించారు. ప్రాజెక్టుల కాల్వల నిర్మాణా నికి ముఖ్యమంత్రి ఎర్రవల్లి ప్రాంత రైతులకు ఒక ధర, కల్వకుర్తి ప్రాంత రైతులకు ఒక ధర చెల్లించడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. బీజేపీ నాయకులు గోపినాయక్, గోరటి నర్సింహ, సి.హెచ్.లక్ష్మణ్, జెనిగల గిరి, శ్రీకాంత్ సింగ్, చెన్నకేశవులు, జంతుక జానయ్య, రేవల్లి రాజు, కళ్యాణ్, తదితరులు ఉన్నారు.

'పతనం దిశగా కేసీఆర్ సర్కార్'

కడ్తాల్ : రాష్ట్రంలో అన్ని వర్గాలను మోసగించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందని పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. కడ్తాల మండలం కర్కల్‌పహాడ్ గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ప్రశ్నించే గొంతుకలను నొక్కుతూ ప్రభుత్వం ప్రజా స్వామ్య విలువలను కాలరాస్తుందని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. నాయకులు శ్రీశైలం, రామకృష్ణ, ఎక్బాల్, శ్రీనునాయక్, పాష, హీరా, ప్రవీణ్, సికిందర్, నిరంజన్, మల్లేశ్, హన్మరాజేందర్, చెన్నయ్య, పురుషోత్తం, మహేశ్, రమేశ్ పాల్గొన్నారు. కర్కల్ పహడ్ గ్రామ కాంగ్రెస్ బూత్ కమిటీ ఎన్నికలు శుక్రవారం నిర్వహించారు. 150వ బూత్ కమిటీ అధ్యక్షుడిగా వెంకటయ్య, 153వ బూత్‌కమిటీ అధ్యక్షుడిగా పట్నం కృష్ణ, గ్రామ ఎస్సీసెల్ అధ్యక్షుడిగా సత్తయ్య, మహేశ్, ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా చత్రు, హరి, మైనార్టి సెల్ అధ్యక్షులుగా సైలాబ్, బీసీ సెల్ అధ్యక్షులుగా రమణ, శ్రీశైలం, సోషల్ మీడియా చైర్మన్‌గా పురుషోత్తంలు ఎన్నికయ్యారు. అనంతరం పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ రాము, నాయకులు రామకృష్ణ, శ్రీశైలం, ఎక్బాల్‌లు నూతన కమిటీలకు ఎన్నిక ధ్రువీకరణ పత్రాలు ఇచ్చి అభినందించారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్

ప్రణాళికతో చదివితే ఉజ్వల భవిష్యత్తు : ఎంఈవో

తలకొండపల్లి : విద్యార్థులు తమ పాఠ్యాంశాలకు సంబంధించిన విషయాలను ప్రత్యేకంగా తయారు చేసుకున్న ప్రణాళిక ప్రకారం చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని మండల విద్యాధికారి సర్దార్ నాయక్ విద్యార్థులకు సూచించారు. మండలంలోని చంద్రధన ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను శుక్రవారం ఎమ్ఈఓ సర్దార్‌నాయక్ పరిశీలించారు. ఇప్పటి వరకు బోధించిన పాఠ్యాంశాలలోని వివరాలను విద్యార్థులను ప్రశ్నించి వారి సామర్థ్యాన్ని తెలుసుకున్నారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున విద్యార్థులు పట్టుదలతో చదివి లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు.

అందుబాటులో జింకు సల్ఫేట్

తలకొండపల్లి : మండల పరిధిలోని రైతులకు 50 శాతం సబ్సిడీపై అందించేందుకు జింక్ సల్ఫేట్ అందుబాటులో ఉందని వ్యవసాయశాఖ అధికారి రాజు తెలిపారు. జింక్ సల్ఫేట్‌ను రైతులు వరిచేనును నాటే ముందు తప్పని సరిగా పొలంలో వాడాలని తెలిపారు. 10 కిలోల బస్తా సబ్సిడీ పోను రూ.200 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఒక రైతుకు ఎకరాకు 20 కిలోల చొప్పున గరిష్ఠంగా 5 కిలోలు మాత్రమే అందిస్తామన్నారు. పట్టాదారు పాసుబుక్, ఆధార్ జిరాక్స్‌లతో సంప్రదించాలని రాజు కోరారు.

గాలికుంటు నివారణ టీకాలు



టీకాలు వేస్తున్న డాక్టర్ విజయ్‌కుమార్

ఆమనగల్లు : కోనాపూర్, గేటు తండాలలో శుక్రవారం పశుసంవర్థక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలి కుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. పశువైద్య అధికారి రుద్రాక్ష విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో కోనాపూర్‌లో 390, గేటు తండాలో 81 పశువులకు టీకాలు వేశారు. సిబ్బంది మల్లీశ్వరిదేవి, పోలాక్షి, శివలింగం, హరీష్, రమేశ్, ప్రకాశ్ పాల్గొన్నారు.

మాడ్గుల : అవురుపల్లి, నల్లవారి పల్లి గ్రామాలలో శుక్రవారం పశువులకు అధికారులు గాలి కుంటు నిర్మూలన టీకాలను వేశారు. మాడ్గుల పశువైద్య అధికారి శేఖర్ ఆధ్వర్యంలో ఆయా గ్రామాలలో 1611 పశువులు 411 బర్రెలకు టీకాలు వేశారు. ఎంపిటిసి లాలయ్యగౌడ్, నిరంజన్, సిబ్బంది పాల్గొన్నారు.

వాగుపై వంతెన నిర్మించండి



మండలంలోని నల్లచెరువు నుంచి అజిలాపూర్ వెళ్లే రోడ్డులో వాగులపై వంతెనలు లేక ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పదేళ్ల క్రితం రోడ్డును బీటీగా మార్చిన వాగులపై వంతెనలు నిర్మించలేదు. దీంతో ఏళ్ల కాలంగా ప్రజలు, ప్రయాణికులు రాకపోకలకు అవస్థలు ఎదుర్కొంటున్నారు. రైతులు కూడా ఈ వాగు మీదుగానే వ్యవసాయ పొలాలకు వెళ్లాల్సి ఉంది. ఇప్పటికైనా వాగులపై వంతెనలు నిర్మించి ఇబ్బందులు తీర్చాలని స్థానికులు కోరుతున్నారు. - (మాడ్గుల)

'ఎంవీ యాక్టును ఉపసంహరించుకోండి'

ఇబ్రహీంపట్నం: మోటార్ వెహికిల్ యాక్టు సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలంటూ ఎస్‌డబ్ల్యూఎఫ్ ఉపాధ్యక్షుడు సీ.హెచ్.నర్సింహ డిమాండ్ చేశారు. ఇప్పటికే ఆర్టీసీ ఒడిదుడుకుల మధ్య నడుస్తుందని కొత్తగా వచ్చే బిల్లుతో ఇబ్బందులు తలెత్తే అవకాశాలున్నాయని ఆయన అన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం డిపో ముందు ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. బిల్లు విషయంలో ప్రభుత్వాలు మరోసారి ఆలోచించాలన్నారు. ధర్నాలో ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు యాదయ్య, జంగయ్య, దిలీప్‌నాయక్, మంజుల తదితరులున్నారు.

యాసంగి సాగుకు ఎరువులు, విత్తనాలు సిద్ధం

మండల సర్వసభ్య సమావేశంలో వ్యవసాయాధికారి సందీప్‌కుమార్

యాచారం : యాసంగి సాగుకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని యాచారం మండల వ్యవసాయాధికారి జివిఎ.సందీప్‌కుమార్ చెప్పారు. శుక్రవారం యాచారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ రమావత్‌జ్యోతి అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా వ్యవసాయశాఖ రైతులకందిస్తున్న విత్తన వివరాలను చెప్పారు. విత్తనోత్పత్తి ఆర్ఎన్ఆర్ 15048 రకం వరి విత్తనాలు, అన్ని రకాల ఎరువులు సిద్ధంగా ఉన్నాయన్నారు. యూరియా 28 టన్నులు, ఎంఓపీ 60 టన్నులు, డీఏపీ 46 టన్నులు, కాంప్లెక్స్ 17 టన్నులు స్టాక్ ఉన్నట్లు వివరించారు. రాయితీ గొర్లను విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని మండల పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ విజయ్‌కుమార్ చెప్పారు. కేసీఆర్ కిట్ 68 మంది మహిళలకు అందించామని మండల ఆరోగ్యఅధికారి డాక్టర్ కరుణశ్రీ చెప్పారు. నాగార్జునసాగర్ ప్రధాన రహదారి నుంచి లోయపల్లి వెళ్లే రోడ్డు వెడల్పు సందర్భంగా రోడ్డు కిరువైపుల ఉన్న కృష్ణా పైప్‌లైన్లు పాడుకాకుండా చూడాలని గున్‌గల్, గడ్డమల్లాయాగూడ గ్రామాల సర్పంచులు అచ్చనమల్లిఖార్జున్, నర్రెమల్లేష్ కోరారు. సమావేశంలో ఎంపీడీవో కె.ఉష, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గజ్జి రామకృష్ణయాదవ్, ఈవోఆర్డీ శంకర్‌నాయక్, ఏపీవో శ్రీనివాస్‌తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. కాగా, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణను తక్షణమే జైలు నుంచి విడుదల చేయాలని సభ ఏకగ్రీవ తీర్మానం చేయాలని సర్పంచ్ బి.కృష్ణ, ఎంపీటీసీ యాదయ్య సభలో బైఠాయించారు. వీరికి మద్దతుగా పలువురు సర్పంచులు, ఎంపీటీలు బైఠాయించారు. సభ్యుల వినతి మేరకు మందకృష్ణను విడుదల చేయాలని తీర్మానం చేస్తున్నట్లు ఎంపీపీ రమావత్‌జ్యోతి చెప్పడంతో సభ్యులు శాంతించారు. అనంతరం పలువురు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. సీఐ చంద్రకుమార్ సముదాయించి ఆందోళన విరమింప చేశారు.



మాట్లాడుతున్న ఎంపీపీ రమావత్‌జ్యోతి

'సర్కారు ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి'

యాచారం : టీఆర్ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి రొక్కంభీంరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కొంగరివిష్ణువర్దన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం యాచారం మండల తెలుగు దేశంపార్టీ సమావేశంలో వారు మాట్లాడుతూ మైనింగ్‌జోన్ ఏర్పాటుకు వ్యతిరేకంగా గ్రామగ్రామాన సదస్సులు పెట్టి ప్రజలను చైతన్యం చేస్తామని చెప్పారు. మేడిపల్లిలో ఫార్మాకంపెనీ ఏర్పాటును విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. జిల్లాలో దళితులకు సెంటు భూమి పంచలేకపోయారన్నారు. మేడిపల్లి, తాడిపర్తి, నానక్‌నగర్, కుర్మిద్ద గ్రామాలలో దళితుల భూములను ఫార్మాకంపెనీ కోసం లాక్కున్నారని వారు ఆరోపించారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు గౌరనర్సింహ, జోగుకృష్ణ, రాష్ట్ర నాయకులు తాళ్లమహేష్ గౌడ్, గంగా రెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు నిట్టుజగదీష్, నాయకులు వెంకటయ్య, వరికుప్పల తిరుమలేష్, చిన్నోళ్ల యాదయ్య తదితరులున్నారు.


టీడీపీ సమావేశంలో పాల్గొన్న రొక్కంభీం రెడ్డి

సమష్టి కృషితోనే సమగ్రాభివృద్ధి : ఎంపీపీ

మంచాల : సమష్టికృషితోనే గ్రామాల సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీపీ జయమ్మ పేర్కొన్నారు. మంచాల మండల పరిధి రంగాపూర్‌లో శుక్రవారం గ్రామపంచాయతీ డెవలప్‌మెంట్ కమిటీలకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా జయమ్మ మాట్లాడుతూ వ్యవసాయం, మౌలికవసతులు, విద్య, పౌష్టికాహార కమిటీ, స్వచ్ఛ భారత్ తదితర 7 అభివృద్ధి కమిటీలు గ్రామంలో ప్రజల కనీస సౌకర్యాల కల్పనకు కృషి చేయాలని సూచించారు. నూతన వంగడాలు, అధునిక పద్ధతుల అవలంభనపై క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ దన్నెబాషయ్య, ఈవోఆర్డి మధుసూదనాచారి, ట్రైనర్ బాలాజీ, సర్పంచ్ కాళ్లచంద్రమ్మ, ఉపసర్పంచ్ మాధవరెడ్డి, పంచాయతీకార్యదర్శి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీపీ జయమ్మ


డీసీసీ అధ్యక్షుడు క్యామమల్లేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న మంచాల మండల కాంగ్రెస్ నాయకులు


మల్లేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్న ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ శ్రేణులు

'దళితుల సమస్యల పరిష్కారానికి టీమాస్ చొరవ'

యాచారం : దళితుల సమస్యల పరిష్కారం కోసం టీమాస్ ప్రత్యేక చొరవ తీసుకుంటుందని రాష్ట్ర టీమాస్ స్టీరింగ్ కమిటీ సభ్యులు నాగయ్య చెప్పారు. శుక్రవారం యాచారం మండల పరిధి మొండిగౌరెల్లిలో సర్పంచ్ బి.కృష్ణతో కలిసి దళితుల సమస్యలను తెలుసుకున్నారు. శ్మశానవాటిక, తాగునీటి సమస్యలపై ఆయన గ్రామస్తులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఆయన వెంట జిల్లా సీపీఎం కార్యదర్శి భూపాల్, మండల సీపీఎం కార్యదర్శి పెండ్యాల బ్రహ్మయ్య, సత్తయ్య, జంగయ్య, వెంకటయ్య తదితరులున్నారు.

'కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోండి'

మంచాల : కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపథకాలను సద్వినియోగం చేసుకుని లబ్ధిపొందాలని వైస్‌ఎంపీపీ దన్నెబాషయ్య సూచించారు. మంచాలలో శుక్రవారం జరిగిన గ్రామసభలో ఐహెచ్‌హెచ్‌ఎల్, ఉపాధిహామీ పథకాలను వివరిస్తూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ పుడుత ప్రమీళ, లింగంపల్లిలో జరిగిన గ్రామసభలో సర్పంచ్ రాచకొండ వాసవీ, ఉపసర్పంచ్ కసరమోని మహేందర్, పంచాయతీ కార్యదర్శి శిరీష తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

మంచాల : పీఆర్‌టీయూ తెలంగాణ ఉపాధ్యాయసంఘం రూపొందించిన నూతన క్యాలెండర్, డైరీని శుక్రవారం మంచాలలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాగమణి, విద్యాధికారి రఘుకుమార్, ఈవోఆర్డీ మధుసూదనాచారి, పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్రప్రచార కార్యదర్శి ఎస్.రాజిరెడ్డి, మండల అధ్యక్ష కార్యదర్శులు జె.కరుణాకర్‌రెడ్డి, కె.రవీందర్, జిల్లా కౌన్సిలర్ కృష్ణారెడ్డి, జిల్లాకార్యదర్శి శ్రీనివాస్, వి.సంజీవరెడ్డి, లక్ష్మి, ఇందిరా ప్రియదర్శిని, అనురాధ, అండాలు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

భూప్రక్షాళన రికార్డుల పరిశీలన

యాచారం : భూప్రక్షాళన రికార్డులను జిల్లా జాయింట్ కలెక్టర్ సుందర్‌అబ్నార్ శుక్రవారం యాచారం తహసీల్దారు కార్యాయలంలో పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. 26న రైతులకు కొత్త పాస్‌పుస్తకాలు అందిస్తామని చెప్పారు.

'స్కీం వర్కర్ల సమ్మెను జయప్రదం చేయండి'

ఇబ్రహీంపట్నం: 17న జరిగే స్కీం వర్కర్ల సమ్మెను జయ ప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా శ్రామిక మహిళ కవితకోరారు. మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు 5వేల రూపాయలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేగాక వీరికి పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ సమ్మెకు సంబందించి శుక్రవారం ఇబ్రహీంపట్నం ఎంఈవో కార్యాలయంలో నోటీసు అందజేశారు. ఈ సమ్మెలో అంగన్‌వాడీ, సాక్షర భారత్, ఆశా వర్కర్లు, ఐకేపీ, వీవోఏ, ఆరోగ్యమిత్ర, కేజీబీవీ తదితర సంస్థల సిబ్బంది పాల్గొంటున్నట్లు ఆమె చెప్పారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సీ.హెచ్.ఎల్లేష్ తదితరులున్నారు.



ఎంఈవో కార్యాలయంలో సమ్మె నోటీసు అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

ఏబీవీపీ ఆధ్వర్యంలో రంగోలీ పోటీలు

ఇబ్రహీంపట్నం: స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఏబీవీపీ ఆధ్వర్యంలో శుక్రవారం ఇబ్రహీంపట్నంలోని వివేకానంద జూనియర్ కళాశాలలో బాలికలకు రంగోలీ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆంధ్రా బ్యాంకు మేనేజర్ ఉదయలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులు చదువులతోపాటు ఇతర అంశాల్లో కూడా రాణించాలని అన్నారు. దేశ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలన్నారు. స్వామి వివేకానంద స్ఫూర్తితో ముందుకు పోవాలన్నారు. ప్రతిభ చూపిన బాలికలకు బహుమతులందజేశారు. విద్యాంజలి కళాశాల ప్రిన్సిపాళ్లు కిరణ్, అనిత, ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బూర దిలీప్‌గౌడ్, బాగ్ కన్వీనర్ బీరప్ప, మల్లేష్, శాంతికుమార్, శేఖర్, లింగం తదితరులున్నారు.

'నేడు ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరాలు పార్రంభం'

ఇబ్రహీంపట్నం: ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శీతాకాల శిబిరం యూనిట్-1 బాలుర శిబిరం శనివారం నుంచి ఈ నెల 12 వరకు శేరిగూడలో కొనసాగుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ డా.ఎ.కేశవరావ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డా.జి.వనజాత తెలిపారు. మధ్యాహ్నం మూడు గంటలకు జరిగే పార్రంభోత్సవ కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆర్.చంద్రు నాయక్ పాల్గొంటున్నట్లు వారు చెప్పారు. అలాగే ఎన్ఎస్ఎస్ యూనిట్- 2 బాలికల విభాగం శిబిరం ఉప్పరిగూడలో శనివారం 4 గంటలకు ప్రారంబిస్తారని వారు చెప్పారు.



ఎకో సెన్సిటీవ్ జోన్‌పై

జనాగ్రహం

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి/ మెయినాబాద్)

చిల్కూరులోని జాతీయ మృగవని పార్కు చుట్టూ 5 కిలో మీటర్ల పరిధిలో ఎకో సెన్సిటీవ్ జోన్ ఏర్పాటు చేయా లని కేంద్ర అటవీ శాఖ నిర్ణయించడంపై శుక్రవారం 'ఆంధ్రజ్యోతి'లో 'శివారు శరాఘాతం' శీర్షిక తో ప్రచురిం చిన వార్త కథనం కలకలం రేకెత్తించింది. గుట్టుచప్పుడు కాకుండా కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ విడుదల చేసిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌పై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వ్యతి రేకిస్తున్నారు. దీన్ని ఉపసంహారించుకోవాలని స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వీరంతా స్థానికంగా ఆందోళనలు చేపట్టేందుకు సిద్ధమవుతు న్నారు. దీనిపై కొందరు నేతలు, స్థానికులు ఆవేదన, ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. తక్షణమే ఈ నిర్ణయాన్ని ప్రభుత్వాలు ఉపసంహారించుకోవాలని పలు పార్టీల నేతలు పేర్కొన్నారు.

గోరుచుట్టుపై రోకటి పోటు

- కార్తీక్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ ఇన్‌చార్జ్



చిల్కూరులోని జాతీయ మృగ వని పార్కు చుట్టూ 5 కిలో మీటర్ల పరిధిలో ఎకో సెన్సిటీవ్ జోన్ ఏర్పాటు చేయాలని కేంద్రం తీసు కున్న నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతి రేకిస్తున్నాం. 111 జీవో పేరు తో నగర శివార్లలోని పలు గ్రామాల్లో ఇప్పటికే ఆంక్షలు అమలుచేసి అభివృద్ధి చెందకుండా అడ్డుకుంటున్నారు. జీవోను సవరించాలని మేమంతా ఒకవైపు పోరాటం చేస్తుంటే మరోవైపు ప్రభు త్వాలు కొత్తగా ఎకో సెన్సిటీవ్ జోన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించడం దారు ణం. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని తుది నోటిఫికేషన్ రాకుండా అడ్డుకోవాలి. దీనిపై కాంగ్రెస్ తరుపున పోరాడతాం.

అభివృద్ధి కుంటుపడుతుంది

-గోపాల్‌రెడ్డి, బీజేపీ, మొయినాబాద్ మండల మాజీ అధ్యక్షుడు



జంట జలాశయాల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన జీవో 111 వల్ల ఇప్పటికే ఇబ్బందులు పడు తున్నాం. తాజాగా కేంద్రం అటవీ శాఖ తీసుకుం టున్న నిర్ణయంతో గ్రామంలో అభివృద్ధి పూర్తిగా కుంటు పడుతుంది. కేంద్ర అటవీశాఖ ఈ నిర్ణ యాన్ని ఉపసంహారించుకోవాలి. కొత్త ఆంక్షలు విధిస్తే గ్రామాలు పూర్తిగా నాశనం అవుతాయి. ప్రజలు బ్రతకలేని పరి స్థితి ఏర్పడుతుంది.

గ్రామాలు నాశనమవుతాయి

-నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మొయినాబాద్ మండల అధ్యక్షుడు



హైదరాబాద్ నగరానికి చేరువలో ఉన్న గ్రామాలు ఇప్పటికే జీవో 111 వల్ల ఎలాంటి అభివృ ద్ధికి నోచుకోవడం లేదు. జీవో 111తో సతమతమ వుతున్న ప్రజలపై కొత్త నిబంధనలు విధించేందు కు సన్నద్ధం కావడం మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్లు ఉంది. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాన్ని ఉపసంవరించుకునేల రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలి. ఇప్పటికే ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే అవకాశాలు లేవు. యువత ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. కొత్త నిబంధనలు విధిస్తే ఈ గ్రామాలు పూర్తిగా నాశనం అవుతాయి. ప్రభుత్వం ఈ నిర్ణ యాన్ని ఉప సంవరించుకోవాలి.

ఆందోళనలకు దిగుతాం

-షాబాద్ దర్శన్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు



ప్రజలపై లేనిపోని ఆంక్షలు విధిస్తే చూస్తూ ఊరుకునేదిలేదు. కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారం గా నిర్ణయాలు తీసుకుంటూ ప్రజలు ఇబ్బందులకు గురి చేసేలా వ్యవహరిస్తుంది. కేంద్రం అటవీ శాఖ తీసుకుంటున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహారిం చుకోవాలి. లేదంటే పెద్దఎత్తున ఉద్యమం చేస్తాం. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి మృగవని పార్కు చుట్టూ ఎకో సెన్సిటీవ్ జోన్ ఏర్రాటు కాకుండా చూడాలి. ఇప్పటికే వెన కబడిఉన్న గ్రామాలను మరింత పాతళంలోకి నెట్టొద్దు.

ఖాతాదారులు ఎక్కడ?

- గ్రామసభలకు మోస్తరుగా హాజరు
- ముగిసిన రెండో విడత సమావేశాలు
- జిల్లాలో ఖాతాదారులు మొత్తం 4,00,608
- హాజరైంది 1,68,004 మంది

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి)

భూరికార్డుల ప్రక్షాళనలో భాగంగా రెండో విడత గ్రామ సభలు ముగిసాయి. అయితే ఈ సభలకు భూఖాతా దారులంతా హాజరై సంతకాలు చేయకపోవడంతో అభ్యం తరాలు తీసుకునేందుకు మరికొంత గడువు పెంచారు. గడువుతో సంబంధం లేకుండా ఈ పక్రియను ఇంకా కొన్నిరోజులు కొనసాగించాలని అధికారులు నిర్ణయిం చారు. పూర్తిస్థాయిలో ఖాతాదారులను కలిసి అభ్యంత రాలు ఉంటే తీసుకుని వారితో రికార్డుల్లో సంతకాలు చేయించడం ద్వారా ఈ పక్రియను పూర్తిచేయాలని భావిస్తున్నారు. రెండో విడత జిల్లాలో 602 గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 4,00,608 ఖాతాదారులు ఉండగా రెండు విడతలుగా 168804 మంది హాజరై సంతకాలు చేశారు. మిగిలిన ఖాతాదా రులు రాలేదు. ఇంత సంఖ్యలో గ్రామసభలకు ఖాతా దారులు హాజరుకావడం గొప్ప విషయమేనని అధికా రులు అంటున్నారు. కొందరు రికార్డులు బాగానే ఉన్నా యనే ఉద్దేశంతో గ్రామసభలకు హాజరుకాలేదని చెబు తున్నారు. అయితే గ్రామసభలకు వచ్చి తమ ఖాతాలు, భూరికార్డులను పరిశీలించుకుని ఆమోదం తెలుపుతూ సంతకాలు చేసిన వారికి మాత్రం వెంటనే పట్టాదారు పాస్‌పుస్తకాలు అందచేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఖాతాదారుల సంతకాలు తీసుకుని ఆమో దం తీసుకుంటే కొత్తపట్టాదారు పాస్‌పుస్తకాల జారీకి ఎలాంటి ఆటంకం ఉండదని అధికారులు చెబుతు న్నారు. ఇదిలా ఉంటే భూరికార్డుల ప్రక్షాళనలో భాగం గా మొదటి విడత నిర్వహించిన గ్రామసభల్లో వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి వీటిలో చాలవరకు పరిష్కరిం చారు. రెండో విడత గత నెల 27 నుంచి 31వ తేదీ వరకు గ్రామసభలు నిర్వహించి మొదటివిడత వచ్చిన ఫిర్యాదులు, పరిష్కార వివరాలను గ్రామస్థులకు వివ రించారు. పరిష్కరించిన ఫిర్యాదులకు సంబంధించి దరఖాస్తుదారుల నుంచి సంతకాలు తీసుకున్నారు. అలాగే ఎలాంటి అభ్యంతరాలు లేవన్న ఖాతాదారుల నుంచి ఆమోద సంతకాలు తీసుకున్నారు. సవరించిన భూరికార్డుల్లో ఇందుకోసం ఒక ప్రత్యేక కాలమ్ పెట్టి ఖాతాదారుల సంతకాలు తీసుకున్నారు. ఇప్పటి వరకు రెండు విడతలుగా జరిగిన గ్రామసభలకు 1,68,004 మంది ఖాతాదారులు హాజరై సంతకాలు తీసుకున్నారు. రెండో విడతలో మొత్తం 4764 అభ్యంతరాలు వచ్చాయి. ఇందులో 353 మ్యుటేషన్లకు సంబంధించినవి రాగా వారసత్వం భూబదలాయింపుకు సంబంధించి 301, రికార్డుల్లో పేర్లు తప్పులపై 1554, భూవిస్తీర్ణంలో తప్పు లకు సంబంధించి 1038, ఇతర వివరాలకు సంబం ధించి 1533 అభ్యంతరాలు వచ్చాయి. మొత్తం 4764 అభ్యంతరాలు రాగా ఇందులో 3384 అభ్యంతరాలను పరిశీలించి వెంటనే రికార్డులను సవరించారు. ఇంకా 1287 ఫిర్యాదులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇదిలా ఉంటే జిల్లాలో మొత్తం 4,00,608 మంది ఖాతాదారులు ఉండ గా చేవెళ్ల డివిజన్‌లో 91,915 మంది ఖాతాదారులు ఉండగా వీరిలో 40,937 మంది సంతకాలు చేశారు. ఇబ్రహీంపట్నం డివిజన్‌లో 1,00,826 మంది ఖాతాదా రులు ఉండగా వీరిలో 33653 మంది సంతకాలు చేశారు. కందుకూరు డివిజన్‌లో 90148 మంది ఖాతాదారులు ఉండగా వీరిలో 31,334 మంది గ్రామసభలకు వచ్చి సంతకాలు చేశారు. రాజేంద్రనగర్ డివిజన్‌లో 24,932 మంది ఖాతాదారులు ఉండగా 7025 మంది సంత కాలు చేశారు. షాద్‌నగర్ డివిజన్‌లో 92,787 మంది ఖాతాదారులు ఉండగా ఇందులో 55055 మంది సంతకాలు చేశారు.

ఇబ్రహీంపట్నంలో అధికం

జిల్లాలో మొత్తం 4764 అభ్యంతరాలు రాగా ఇందు లో ఇబ్రహీంపట్నం డివిజన్‌లో 1943 అభ్యంతరాలు వచ్చాయి. ఇందులో 837 ఫిర్యాదులు పరిష్కరించారు. ఇంకా 1007 పెండింగ్‌లో ఉన్నాయి. అలాగే షాద్ నగర్ డివిజన్‌లోనే 1020 అభ్యంతరాలు వచ్చాయి. ఇందులో 920 దరఖాస్తులు పరిష్కరించారు. ఇంకా 100 పెండింగ్‌లో ఉన్నాయి. చేవెళ్ల డివిజన్‌లో 996 అభ్యంతరాలు రాగా ఇందులో 883 పరిష్కరించారు. ఇంకా 113 ఫిర్యాదులు పెండింగ్‌లో ఉన్నాయి. అలాగే కందుకూరు డివిజన్‌లో 525 రాగా వీటిలో 514 పరి ష్కరించారు. ఇక్కడ కేవలం 11 ఫిర్యాదులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయి. రాజేంద్రనగర్ డివిజన్‌లో 280 ఫిర్యాదులు రాగా వీటిలో 230 పరిష్కరించారు. 56 పెండింగ్‌లో ఉన్నాయి.

మృగవనిలో సాంబార్ జింక(దుప్పి) మృతి

చనిపోయి మూడురోజులు అవుతున్నా గుర్తించని అటవీశాఖ

నార్సింగ్ : చిల్కూర్ మృగవని జింకల పార్కు. ఇది రిజర్వు ఫారెస్టు. పార్కు అభివృ ద్ధికి, రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక గెజిట్ తెచ్చిన విషయం తెలిసిందే. ఆ పార్కు లో ఇప్పటికే 465 చుక్కల జింకలు, 80 సాంబర్ జింకలు, 300 నెమళ్లు 150 అడవి పం దులు ఉన్నాయి. వన్యప్రాణులను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఇందులో ప్రతి జీవి కదలికలను గమనించ వాటి ఆలపన పాలన చూడాల్సిన అవసరం ఉంది. ఇదంతా బాగానేఉన్నా పార్కులో సాంబార్ జింకా(దుప్పి) వేటకు గురైంది. మృత్యువాత పడి అలాగే ఉంది. దాదాపు మూడు రోజుల క్రితం ఈ దుప్పి చనిపోయి ఉంటుంది. పార్కులో ఉన్న అడవి పంది లేక ఇతర జంతులువులు ఏమైనా ఈ దుప్పిని చంచినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ దుప్పి మృతి చెందడంతో దుర్వాసన వస్తోంది. పార్కులో అప్పా రోడ్డులో జంబోరి స్థలానికి సమీపంలో దుప్పి మృతదేహం పడి ఉంది. మూడేళ్ల క్రితం ఒక జింకా ఇలాగే చనిపోయి అలాగే ఉండిన ఘటన జరిగింది. ఈసారి దుప్పి చనిపోతే పట్టించుకునే నాధుడు కరవయ్యారు. ప్రతిరోజు పార్కు చుట్టూ పహారా కాసే గార్డులు ఉన్నా, అటవీ సిబ్బంది ఉన్నా దుప్పి చనిపోయిన విషయాన్ని గమనించకపో వడం శోచనీయం. చనిపోయిన దుప్పిని పరిశీలిస్తే వెనుక భాగంలో కొరికినట్లు ఉంది. ఇది అడవి పందుల పని లేదా అడవి కుక్కలు లేదా నక్కల పని అయి ఉంటుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఇక పార్కులో చిరుతల ఉన్నట్లు అందరు అనుమాని స్తారు. అడపా డదపా ఈ పార్కు దరిదాపుల్లోనే అవి కనిపిస్తుంటాయి. అయితే చిరుత దాడి చేస్తే దుప్పి గొంతు కొరికేస్తుంది. కాని ఇక్కడ దుప్పి గొంతు బాగానే ఉంది. ఒక వేళ వేటగాళ్లు వేటాడి ఉంటే దాని ఎత్తుకెళతారు. అలా వదిలేసి వెళ్లరు. ఏది ఏమైనా అటవీ శాఖ సిబ్బంది మాత్రం చనిపోయిన దుప్పి చూడకపోవడం, తొలగించకపోవడం చూస్తుంటే వారి పర్యవేక్షణ ఎలా ఉందో అర్థం అవుతోంది. మరి ఓ పక్క కేంద్ర ప్రభు త్వం వాటికోసం ప్రత్యేక జీవోలు, గెజిట్‌లు తీసుకొస్తుంటే ఇక్కడ మాత్రం ఇలాంటి ఘోరాలు జరుగుతుండడం గమనించాల్సిన విషయం.

మత్స్యకారుల డిమాండు సాధించుకుందాం

బీసీ సబ్‌ప్లాన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు మురళీమనోహర్

శంషాబాద్ రూరల్: టీఆర్ఎస్ ప్రభుత్వం మెడలు వంచైన మత్స్యకారుల, కార్మిక సంఘాల డిమాండ్లను సాధించుకుందామని బీసీ సబ్‌ప్లాన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు మురళీమనోహార్ పిలుపునిచ్చారు. శుక్రవా రం మండల కేంద్రంలోని ఎంఎంఆర్ గార్డెన్‌లో రాష్ట్ర 2వ మహాసలు మత్స్యకార, మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలక్రిష్ణ, ఆహ్వానం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యాట కారి సిద్దేశ్వర్‌ముదిరాజ్ అధ్యతన జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్ని ప్రసంగించారు. రాష్ట్రం లో మత్స్య వృత్తిపై 10 లక్షల మత్స్యకారుల కుటంబాలు ఆధారపడి ఉన్నాయని చెప్పారు. వీరిని రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని దుయ్యబట్టారు. ప్రభు త్వం అన్నికులాలకు పథకాలు అందిస్తున్నా ముదిరాజ్‌లు, గంగ పుత్రులకు ఎలాంటి పథకాలు అందించడం లేదని విమర్శించారు. 31 జిల్లాలో 3405 మత్స్యకార సొసైటీల్లో 3 లక్షలమంది సభ్యులు, 425 మహిళ సొసైటీ ల్లో 29,310 మంది సభ్యులుగా ఉన్నారు. రాష్ట్రంలో బెస్త (గంగ పుత్ర), ముదిరాజ్(తెనుగు, బంటు) గూండ్ల కులాలు మత్స్య వృత్తిలో ఉన్నారు. రాష్ట్రం వచ్చిన తరు వాత మా బతుకుల్లో మార్పు వస్తోందని ఆశించాం.. కానీ మరిన్ని కష్టాలు పెరిగాయన్నారు. రాష్ట్రంలో 46 వేల చెరువులున్నాయి. మిషన్ కాకతీయవల్ల బతుకులు మారతాయని అనుకు న్నాం. కాని ప్రైవేట్ కాంట్రాక్టర్లు జేబులు నిండాయని మండిపడ్డారు. ఏది ఏమైన ముది రాజ్‌లు, సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మిషన్‌కాకతీయ పనులు మత్స్యకార్మిక సంఘాలకు అప్పజెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్సీ టి.మాస్ స్టీరింగ్ కమిటీ సభ్యులు ధర్మయ్య మాట్లా డుతూ... టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మత్స్య మహిళలకు ఎలాంటి పథకాలు ప్రవేశ పెట్టలేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మత్స్యకారులకు లను అదుకోవాలని ప్రత్యేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టాలని కోరారు.



ఐక్యతను చాటుతున్న ముదిరాజ్, గంగపుత్ర సోదరులు

మొదటి రోజులు చేసిన తీర్మానాలు

- మత్స్యకారుల సంక్షేమ, ఆర్థికాభివృద్ధి చట్టం ఏర్పాటు
- మత్స్య సంపదకు గిట్టుబాట ధర కల్పించాలి. తెల్ల(రోహు, బొచ్చ, గడ్డచేప, బంగారు తీగ) కేజీ రూ. 100, నల్ల చేప కొర్రమీను కేజీ రూ. 500 మద్దతు ధర ప్రకటించాలి.
- ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు రూ. 4 లక్షల ఎక్స్‌గ్రే షియా ఇవ్వాలి.
- ప్రతి జిల్లాలో సీడ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి
- 50 సంవత్సరాలు దాటిన ప్రతి మత్స్యకారుడికి రూ. 1000 పింఛన్ ఇవ్వాలి
- గ్రామ పంచాయతీలో ఉన్న చెరువులు, కుంటలు లీజ్‌కు ఇచ్చే అధికారం మత్స్యశాఖకే కేటాయించాలి.
- కరువు సమయంలో చెరువు శిఖంలో వ్యవసాయం చేసుకునే హక్కు మత్స్య సొసైటీకి ఇవ్వాలి

వీటితో పాటు మరిన్ని తీర్మానాలు చేశారు. నేడు 2వ రోజూ మహాసభలు కొనసాగుతాయని మత్స్యకారులు తెలిపారు. కార్యక్రమం లో అందె బాబయ్య, జిల్లా అధ్యక్షుడు శంకర్, నీరిటి రాజు ముదిరాజ్, ఎంపీపీ ఎల్లయ్య, మల్లేష్, నీరటి మల్లేష్, దేవేందర్, కాకి ఈశ్వర్, మహేందర్, వివిధ జిల్లాల నుంచి వచ్చిన గంగపుత్ర, ముదిరాజ్‌లు పాల్గొన్నారు.

రేపు మహేశ్వరంలో టీ మాస్ మండల సదస్సు

మహేశ్వరం : మహేశ్వరంలోని కాకి ఈశ్వర్ పంక్షన్‌హాల్‌లో ఆదివారం జరిగే టీ మాస్ ఐఖ్య వేదిక సదస్సును విజయవంతం చేయాలని టీ మాస్ జిల్లా నాయకుడు బి. దత్తునాయక్ అన్నారు. ఈ కార్యక్రమానికి మండలపరిధిలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాడిగళ్ళ భాస్కర్ హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.

అంగట్లోకి అంగన్‌వాడీ సరుకులు

- కోడిగుడ్ల సరఫరాలో భారీ కుంభకోణం
- మండల సభలో సభ్యుల ధ్వజం



మండల సభలో మాట్లాడుతున్న ఎంపీపీ స్నేహ

మహేశ్వరం : మండలంలోని వివిధ గ్రామాల్లో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రాల్లోని సరుకులన్నీ అంగడి పాలవుతున్నాయని, అంతేకాకుండా కేంద్రాలకు సరఫరా అవుతున్న కోడిగుడ్లలోనూ భారీ అవినీతి జరుగుతుందని సభ్యులు మండిపడ్డారు. శుక్రవారం ఎంపీపీ పెంటమల్ల స్నేహాసురేష్ అధ్యక్షతన మహేశ్వరం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ప్రారంభంలో పోరండ్ల, నాగిరెడ్డిపల్లె, ఘట్టుపల్లి, మంఖాల్ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు మధు, మాధవాచారి, ముత్యం, శ్రీశైలం మాట్లాడుతూ.. మహేశ్వరం ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో షబానా అంగన్‌వాడీ సెంటర్లకు సరఫరా అయ్యే కోడిగుడ్ల కాంట్రాక్టర్‌తో కుమ్మక్కై నాణ్యతలేని గుడ్లను సరఫరా చేస్తున్నారని సభ దృష్టికి తెచ్చారు. దీంతో ఎండీవో నీరజ స్పందించి అంగన్‌వాడీల్లో సరుకుల సరఫరా సరిగా లేదని గతంలో మాదృష్టికి కూడా వచ్చింది. ఈ విషయంపై సంబంధిత ఉన్నతాధికారులతో చర్చించి విచారణ చేపడుతామని సభ్యులకు హామీ ఇచ్చారు. అదే విధంగా మహేశ్వరం అంగన్‌వాడీ ప్రాజెక్టు కార్యాలయంలో సరుకుల సరఫరా ఆడిట్ విషయాన్ని ముందే తెలుసుకున్న సీడీపీవో కార్యాలయంలో మిగిలి ఉన్న పలురకాల సరుకులను కార్యాలయ సిబ్బందిచే నిప్పంటించి తగులబెట్టిందని.. చిన్న పిల్లలు, బాలింతలకు అందాల్సిన సరుకుల్లో అవినీతికి పాల్పడుతున్న సీడీపీవోపై చర్యలు తీసుకోవాలని సభ్యులు సభ దృష్టికి తెచ్చారు. అదేవిధంగా మండలంలో వ్యవసాయ అధికారులు చేపట్టిన పంట నష్ట పరిహారం లెక్కలు తప్పుల తడకలుగా ఉన్నాయని, దీంతో నిజమైన రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఘట్టుపల్లి ఎంపీటీసీ శ్రీశైలం వ్యవసాయ అధికారులపై మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న ఫసల్‌బీమా యోజన పథకాన్ని వ్యవసాయ అధికారులు నిర్వీర్యం చేస్తూ రైతులకు తీవ్ర నష్టాన్ని కల్గిస్తున్నారని నాగిరెడ్డిపల్లె గ్రామ సర్పంచ్ మాధవాచారి ప్రశ్నించారు. ఈ విషయంపై స్పందించిన ఎంపీపీ స్నేహ మాట్లాడుతూ.. రాష్ట్ర, కేంద్ర పథకాలు రైతులకు, ప్రజలకు అందేలా అధికారులు చూడాలని సూచించారు. గ్రామపంచాయతీలకు నిధులు ఇవ్వకుండా ప్రభుత్వం చాలా అన్యాయం చేస్తుందని దీంతో సిబ్బందికి వేతనాలు చెల్లించలేని దుస్థితి ఏర్పడిందని సర్పంచులు మండిపడ్డారు. గ్రామాల్లో 100శాతం పన్ను వసూలు చేస్తూ అదే గ్రామాల అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోవడం సిగ్గు చేటని సర్పంచులు ఆవేదన వ్యక్తపరిచారు. కార్యక్రమంలో ఎంపీపీ స్నేహాసురేష్, వైస్‌ఎంపీపీ మునగపాటి స్వప్ననవీన్, జడ్పీటీసీ ఈశ్వర్‌నాయక్, సహకారసంఘం చైర్మన్ పోతర్ల అంబయ్యయాదవ్, ఎండీవో బి.నీరజ, తహసీల్దార్ తెన్మోజి, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు సహకరించాలని వినతి



వినతి పత్రం ఇస్తున్న నాయకులు

శంషాబాద్‌రూరల్ : ఎస్సీ వర్గీకరణకు సహకరించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డికి శుక్రవారం ఎమ్మార్పీఎస్ నేతలు వినత్రి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నల్లోల చెన్న కేశవ్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఏబీసీడీ వర్గీకరణ చేస్తామని ప్రకటించి, అధికారం వచ్చి మూడున్నరేళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు పార్లమెంట్‌లో బిల్లు పెట్టలేదన్నారు. అందుకోసం తెలంగాణ వ్యాప్తంగా బీజేపీ జిల్లా అధ్యక్షులకు వినతి పత్రం ఇస్తున్నామని చెప్పారు. స్పందించిన నర్సింహారెడ్డి.. ఎస్సీ వర్గీకరణకు బీజేపీ అనుకూలంగా ఉందని చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ప్రేంరాజ్, నియోజకవర్గ అధ్యక్షుడు నందకిశోర్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు శంకర్‌మాదిగ, రమేష్, మహేందర్ మాదిగ, రమేష్, యాదయ్య, రవి, ప్రశాంత్, నర్సింహా, అంజయ్య, కుమార్, క్రిష్ణ, సురేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు సాధించాలి



మాట్లాడుతున్న ఎల్ఎన్ ప్రసాద్

కందుకూరు : ప్రభుత్వం పాఠశాలల్లో మరింత మెరుగైన ఫలితాలను సాధించాలని ఎల్ఈపీ 3ఆర్ఎస్ రాష్ట్ర కమిటీ బృందం సభ్యుడు ఎల్ఎన్ ప్రసాద్ కోరారు. శుక్రవారం ఎంఈవో మద్దుల వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని గూడూరు ప్రాథమిక పాఠశాలతోపాటు పులిమామిడి ఉన్నత పాఠశాల కస్తూర్బాగాంధీ బధిరుల పాఠశాలలను తనిఖీ చేసిన సందర్భంగా మాట్లాడారు. విద్యారంగానికి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా సీసీఈ విధానాలను విద్యార్థులకు అర్థమయ్యేలా ఉపాధ్యాయులు వివరించాలన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తులు సక్రమంగా సరఫరా అవుతున్నాయా అని పలు పాఠశాలలను తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులకు ప్రీ టెస్ట్, పోస్ట్ టెస్ట్ వివరాలను పొందుపరచటం వంటి సరిచేశారు.

'టీఆర్ఎస్‌ను ఎదురులేని శక్తిగా తయారు చేయాలి'



ఎమ్మెల్యే సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరుతున్న సుభాన్‌పూర్ గ్రామానికి చెందిన నాయకులు

మహేశ్వరం : మహేశ్వరం నియోజకవర్గంలో టీఆర్ఎస్‌ను తిరుగులేని శక్తిగా తయారు చేయడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని, తెలంగాణ సర్కార్ చేపడుతున్న పలురకాల సంక్షేమపథకాలకు ఆకర్శితులై టీఆర్ఎస్ పార్టీలో చేరడానికి ఇతర పార్టీలనుంచే కాకుండా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం మండలంలోని సుభాన్‌పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పరిగి మహేందర్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు ఎమ్మెల్యే తీగల సమక్షంలో టీర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తీగల మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చేపట్టిన అభివృద్ధే ఈనాడు ప్రజలను టీఆర్ఎస్‌వైపు మొగ్గు చూపేలా చేసిందన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు కావాల్సిన అభివృద్ధితోపాటు సంక్షేమపథకాలను ప్రవేశపెట్టి బంగారుతెలంగాణ రాష్ట్రసాధన దిశగా ముఖ్యమంత్రి ముందుకు వెళ్తున్నారన్నారు. టీఆర్ఎస్‌కు వస్తున్న ప్రజాధరణను చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు ప్రభుత్వంపై చేస్తున్న ఆరోపణలను ప్రజలు నమ్మేయోచనలో లేరన్నారు. అధికార దాహంతో కాంగ్రెస్ ఎన్ని ఎత్తులు వేసినా రానున్న ఎన్నికల్లో మళ్లీ టీఆర్ఎస్‌దే విజయమన్నారు. ముఖ్యంగా మహేశ్వరం నియోజకవర్గంలో పార్టీని ఎదురులేని శక్తిగా తయారు చేయాలని సూచించారు. నియోజవర్గంలోని రోడ్ల మరమ్మతులకు కోట్ల రూపాయలను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. అదే విధంగా మోడల్‌స్కూల్, జూనియర్‌కళాశాల, గురుకుల విద్యాలయం, మార్కెట్‌యార్డు వంటి అభివృద్ధి పనులతోపాటు ఇంటింటికీ తాగునీరందించేందుకు యుద్ధప్రాతిపదికన నడుస్తున్న మిషన్ భగీరథ పనులు త్వరలో పూర్తి కానున్నాయని తదనంతరం నియోజకవర్గంలోని ప్రతి ఇంటికీ తాగునీరందించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మిషన్‌భగీరథ పథకంలో కందుకూరు, మహేశ్వరం మండలాల్లోని లక్ష ఎకరాలకు సాగు నీరందించేందుకు కూడా పనుల వేగవంతం చేస్తున్నట్లు ఎమ్మెల్యే తీగల స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ కమిటీ మండల కోఆర్డినేటర్ పరిగి రాఘవేందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, పాండు, కృష్ణయ్య, నర్సింహ, రమేష్, భాస్కర్, భిక్షపతి, ప్రభాకర్‌రెడ్డి, రంజిత్‌కుమార్, ఆంజనేయులు రాచూరిశ్రీనువాస్ పాల్గొన్నారు.

మార్చి నాటికి ఇంటింటికీ నల్లా నీరు : ఎమ్మెల్యే

మహేశ్వరం : మిషన్‌భగీరథ పథకం ద్వారా మార్చి నాటికి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు ఇంటింటికీ నల్లా ద్వారా తాగునీరందించనున్నట్లు ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని హర్షగూడ గ్రామంలో 57 లక్షల నిధులతో చేపట్టబోయే మిషన్‌భగీరథ పైపులైన్ల పనుల ప్రారంభానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలు ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అంచెలంచెలుగా అమలు పరుస్తున్నామని, అందులోభాగంగానే ఇంటింటికీ తాగునీరు అందించే పథకాన్ని ప్రవేశపెట్టి రానున్న మార్చి నాటికి పైపులైన్ల పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అదేవిధంగా మండలంలోని ప్రతిగ్రామానికి మిషన్ భగీరథ పనుల నిమిత్తం 29 ట్యాంకులు నిర్మించి 159 కిలోమీటర్ల మేరా చేపట్టే ఈ పనులకు 23 కోట్ల 64 లక్షల నిధులను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మండలాలను అన్నివిధాలా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గిరిజన తండాల్లో నాటు సారాయిని పూర్తిగా అదుపులోకి తెచ్చి ఆ కుటుంబాల జీవనాధారానికి కూడా ఒక్కో కుటుంబానికి 2 లక్షల ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. అంతేకాకుండా నాలుగేళ్ల తెలంగాణ ప్రభుత్వంలో 40 ఏళ్లకు సరిపడా పలు అభివృద్ధి పనులు జరిగాయని, అది చూసి ఓర్వలేని కాంగ్రెస్ తెలంగాణ ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలే చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితి లేదని తీగల స్పష్టం చేశారు. బంగారు తెలంగాణకు బాటలు వేయాలని కేసీఆర్ చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరూ ముందుండి సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో హర్షగూడ సర్పంచ్ సాలీలక్ష్మణ్‌నాయక్, మార్కెట్‌కమిటీ చైర్మన్ జ్యోతిలక్ష్మినర్సింహ్మారెడ్డి, ఉప్పునూతల శ్రీనువాస్, జైపాల్‌రెడ్డి, భాట సురేష్, రాకేష్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, శ్రీనువాస్, శ్రీకాంత్‌గౌడ్, రాజు, సాయికిరణ్ పాల్గొన్నారు.



పైపులైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి



వీహెచ్‌పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

ఫరూఖ్‌నగర్ మండలం చిల్కమర్రి వికలాంగుల హక్కుల పోరాట సమితి గ్రామ కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అంజయ్య, కార్యదర్శిగా శ్రీను, కోశాధికారిగా సువర్ణతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి గొలుసుల మల్లేష్, నియోజకవర్గ అధ్యక్షుడు శివ, శంకరమ్మ, జంగమ్మ, యాదమ్మ, శోభ పాల్గొన్నారు. - షాద్‌నగర్ రూరల్



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

షాద్‌నగర్ రూరల్ : పీఆర్‌టీయూ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు చేవెళ్ల స్వామి, ప్రధాన కార్యదర్శి కేశవులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నయ్య, మండల శాఖ అధ్యక్షుడు జేసీ వెంకటయ్య, ఉపాధ్యక్షుడు ఎస్.వెంకటరమణ, సత్యనారాయణ, చంద్రశేఖర్, గోవిందరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్యాం, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులు ఐకమత్యంతో మెలగాలి : ఏసీపీ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఏసీపీ సురేందర్

షాద్‌నగర్ అర్బన్ : కార్మికులు ఐకమత్యంతో మెలగాలని షాద్‌నగర్ ఏసీపీ సురేందర్ అన్నారు. పట్టణంలోని ఏసీపీ కార్యాలయంలో కార్మిక సంక్షేమ షాద్‌నగర్ డివిజన్ క్యాలెండర్‌ను సంఘం నాయకులతో కలిసి శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. క్యాలెండర్ కార్మికులకు ఉపయోగకరంగా ఉందన్నారు. కార్యక్రమంలో పినపాక ప్రభాకర్, సీఐ మధుసూదన్, వేణు, రాజేందర్, జైపాల్‌రెడ్డి, రవికుమార్, అశోక్‌కుమార్, బాల్‌రాజ్‌గౌడ్, వెంకటేష్‌గౌడ్, రాఘవేందర్‌రెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సంకష్టహర చతుర్థి

షాద్‌నగర్ అర్బన్ : షాద్‌నగర్ పట్టణంలోని శివమారుతి గీతా అయ్యప్ప మందిరంలో శుక్రవారం సంకష్టహర చతుర్థిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రతి మాసం కృష్ణపక్షంలో నాలుగో రోజు వచ్చే సంకష్టహర చతుర్థి చాలా విశేషమైందని నిర్వాహకుడు మలగారి సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ రోజు గణపతికి పూజలు చేయడం వల్ల ప్రతిపనిలో విజయం సాధించడం జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కోశాధికారి బండారి రమేష్, డాక్టర్ ప్రేమ్‌సాయికుమార్, కౌన్సిలర్ ప్రతాప్‌రెడ్డి, ఎం.సాయిశ్రీనివాస్, పెద్ది రాంమోహన్, విజయ్‌కుమార్, ఆంజనేయులు, రామకృష్ణ, కైలాస్‌నాథ్, నవీన్, నరేష్, పూజారి రవివర్మ తదితరులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న భక్తులు

ప్రమాదభరితంగా కొత్తపేట బీటీ రోడ్డు !

షాద్‌నగర్ అర్బన్ : షాద్‌నగర్ పట్టణం నుంచి కొత్తపేట వెళ్లే బీటీ రోడ్డు ధ్వంసమై ప్రమాదకరంగా మారింది. చటాన్‌పల్లి గేట్ నుంచి బుచ్చిగూడ గ్రామ సమీపం వరకు గల బీటీరోడ్డు ఇరువైపులా వర్షాకాలంలో ఏర్పడిన గోతులతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. బైపాస్ అండర్ పాస్ వద్ద ఉన్న మూలమలుపు ఇరువైపులా రోడ్డు పల్లంగా ఉండటంతో కోతకు గురైంది. ఎదురుగా ఏదైనా భారీ వాహనం వచ్చినప్పుడు ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అలాగే పౌల్ట్రీ ముఖ్యకూడలి నుంచి షాద్‌నగర్ వైపు వచ్చే రోడ్డు కోతకు గురైంది. అక్కడక్కడ నిర్మించిన కల్వర్టులు పూడుకుపోవడంతో వర్షాకాలంలో రోడ్డు కోతకు గురవుతున్నట్లు వాహన చోదకులు పేర్కొంటున్నారు. బుచ్చిగూడ సమీపంలోని ఉప్పరోళ్లబావి వద్ద కల్వర్టుకు రోడ్డు మధ్యలో గొయ్యి పడటంతో చాలా ప్రమాదభరితంగా మారింది. అక్కడ సమీపంలో ఉన్న పెరమల్లకుంటలోకి వచ్చే వరద నీటితో పాటుకాల్వలు ధ్వంసమై పొలాల మధ్య నుంచి పారుతూ రోడ్డు కోతకు గురైందని రైతులు వెల్లడించారు. ఉప్పరోలబావి వద్ద ఉన్న రెండు కల్వర్టులు ధ్వంసం కావడంతో రెండు ఫీట్ల లోతు రోడ్డుకు రెండు వైపులా కోతగా గురైంది. నూతనంగా ప్రయాణించే వారు రోడ్డుపై అవగాహన లేకపోవడంతో ప్రమాదాలకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు తక్షణం చర్యలు తీసుకుని రోడ్డుకు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



బుచ్చిగూడ సమీపంలో రోడ్డుపై ఏర్పడిన గోతి



ధ్వంసమైన రోడ్డు

విదార్థుల ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి

ఆర్‌బీఎస్‌కే డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ చందునాయక్

షాద్‌నగర్ అర్బన్ : విద్యార్థుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్‌బీఎస్‌కే డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ చందునాయక్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం విద్యార్థులకు దంత, చెవి, కంటి పరీక్షలు నిర్వహించి పల్స్‌పోలియోపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా డీఐవో డాక్టర్ గణేష్‌రావు హాజరై విద్యార్థులకు నిర్వహిస్తున్న వైద్య పరీక్షల్లో పాల్గొన్నారు. అవసరమున్న విద్యార్థులకు కంటి అద్దాలను, వినికిడి యంత్రాలను ఇవ్వనున్నట్లు వారు వెల్లడించారు. కార్యక్రమంలో డీపీఎంవో డాక్టర్ ఉపేందర్, డిస్ట్రిక్ ఎస్‌వో కృష్ణ, డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో దినేష్‌కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, ఆయా మండలాలకు చెందిన డాక్టర్లు షీల, ప్రణీత్‌రెడ్డి, సుమంత్, అనురాధ, దంత వైద్యులు అపర్ణ, సత్యనారాయణ, విజయలక్ష్మీ, అన్ని మండలాలకు చెందిన సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాల పరిశీలన

కేశంపేట : విద్యార్థులకు చదవడం, రాయడం, లెక్కలు చేయడం, సమగ్ర నిరంతర మూల్యాంకనం ఏ స్థాయిలో అర్థమవుతున్నాయో తెలుసుకోవడానికి విద్యాశాఖ రాష్ట్ర స్థాయి పరిశీలన బృందం శుక్రవారం కేశంపేట మండలంలో పర్యటించింది. రాష్ట్రస్థాయి బృందం సభ్యులు సువర్ణ వినాయక్, రవీందర్ పాపిరెడ్డిగూడ ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. విద్యార్థులతో చదివించడంతోపాటు రాయించారు. లెక్కలు ఎలా చేస్తున్నారో పరిశీలించారు. అలాగే కేశంపేట కస్తూర్బాగాంధీ విద్యాలయాన్ని పరిశీలించారు. ఉన్నత తరగతి విద్యార్థులతో బోర్డుపైన రాయించారు. తరగతిలో ఉపాధ్యాయులు చెబుతున్న విషయాలు అర్థమవుతున్నాయో లేదో తెలుసుకున్నారు. ప్రాథమిక స్థాయి పాఠశాలల్లో నిరంతర సమగ్ర మూల్యాంకనం పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చడం లేదని సువర్ణ వినాయక్ అభిప్రాయపడ్డారు. వారివెంట ఇన్‌చార్జి ఎంఈవో మనోహర్ ఉన్నారు.

వై జంక్షన్‌లో ఆగని ప్రమాదాలు

కొత్తూర్ : మండల కేంద్రానికి సమీపంలోగల బైపాస్ రోడ్డు వై జంక్షన్‌లో ప్రమాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. హైదరాబాద్-బెంగళూరు 44వ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా కొత్తూర్ నుంచి షాద్‌నగర్ సమీపంలోగల అన్నారం వరకు బైపాస్ రోడ్డును నిర్మించారు. హైదరాబాద్ నుంచి కొత్తూర్, షాద్‌నగర్, కర్ణాటక రాష్ట్రంలోని బీజాపూర్, యాదగిరి తదితర ప్రాంతాలకు వెళ్లే వాహన చోదకులు కొత్తూర్ వై జంక్షన్ క్రాస్‌చేసి వెళ్లాల్సి ఉంటుంది. అలాగే జేపీ దర్గా, కేశంపేట మండలంలోని ఆయా గ్రామాలకు వెళ్లే సబర్బన్ బస్సులూ కొత్తూర్ మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. అయితే వై జంక్షన్ వద్ద వాహనాలు క్రాస్ చేస్తుండగా, షాద్‌నగర్ నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాలు ఢీకొంటుండడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ముఖ్యంగా రాత్రి సమయాలలో అత్యధికంగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. జాతీయ రహదారి గుండా వచ్చే వాహనాలు పరిమితికి మించి వేగంతో వస్తుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. వై జంక్షన్ వద్ద వాహనచోదకులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించే పరిస్థితి నెలకొంది. ప్రతి నిత్యం ఏదో ఒక ప్రమాదం జరుగుతూనే ఉంది. జంక్షన్ వద్ద హెచ్చరిక బోర్డులతో పాటు, వాహనాల వేగాన్ని తగ్గించేందుకు బారికేడ్లు, రాత్రి సమయాలలో భారీ రేడియం లైట్లు ఏర్పాటు చేస్తే ప్రమాదాలు తగ్గించే అవకాశం ఉంది.



వై జంక్షన్‌లో బస్సును ఢీకొన్న డీసీఎం(ఫైల్)

నేడు మంత్రి మహేందర్‌రెడ్డి రాక

చౌదరిగూడ : చౌదరిగూడ మండలంలోని వివిధ గ్రామాల్లో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డితోపాటు ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరవుతున్నట్లు టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కోనేరు నర్సింగ్‌రావు తెలిపారు. పద్మారం, గుర్రంపల్లి, చౌదరిగూడ గ్రామాల్లో మిషన్ భగీరథ పనులకు భూమి పూజ, ఇంద్రానగర్‌లో ఉన్నత పాఠశాలలో తరగతి గదుల ప్రారంభోత్సవం, మాడ మోనికుంటలో మిషన్ కాకతీయ పనులను ప్రారంభిస్తారని తెలిపారు.

'ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి'

షాద్‌నగర్ అర్బన్ : ఎస్సీవర్గీకరణకు పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు షాద్‌నగర్ బీజేపీ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చాక వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేపడుతామని చెప్పి మోసం చేశారని వివరించారు. మాదిగ, మాదిగ ఉపకులాలపై చిత్తశుద్ధి ఉంటే తక్షణం వర్గీకరణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని అణిచివేయాలని కుట్రపూరితంగా మంద కృష్ణమాదిగపై కేసులు బనాయిస్తుందని ఆరోపించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు శ్రీవర్ధన్‌రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో బుర్ర రాంచంద్రయ్య, చిన్నోళ్ల అనంతయ్య, తుప్పుడు నర్సయ్య, నర్సింహులు, బాల్‌రాజ్, జెనిగె శ్రీశైలం, అనిల్‌కుమార్, మల్లేష్, పాండు, శ్రావణ్, శివకుమార్ పాల్గొన్నారు.

శిథిలావస్థలో పశువైద్యశాల భవనం

కేశంపేట : మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామంలో పశు వైద్యశాల భవనం శిథిలావస్థకు చేరింది. ఈ భవనం నుంచి సేవలు అందించడానికి పశువైద్యాధికారులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. భవనం పైకప్పు కుంగిపోయింది. కిటికీలు ధ్వంసమయ్యాయి. దీంతో ఆసుపత్రిలో విలువైన మందులు నిల్వచేయడానికి ఇబ్బందిగా మారింది. పశువుల మేత కోసం జొన్న విత్తనాలు తెచ్చిపెట్టిన అధికారులు కిటికీలు లేకపోవడంతో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి సమయాల్లో దొంగిలిస్తున్నారు. శిథిలావస్థకు చేరుకున్న పశువైద్యశాల భవనాన్ని పునర్నిర్మించాలని లేదా మరమ్మతులైనా చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.



శిథిలావస్థలో ఉన్న పశువైద్యశాల భవనం

బీమాతో.. ధీమా

ఖరీఫ్‌లో బీమా చేసుకోక నష్టపోయిన వరి రైతులు
రబీలోనైనా చేయించుకోవాలంటున్న అధికారులు
ఆసక్తి చూపని అన్నదాతలు



పంటలను పరిశీలిస్తున్న ఏఈవో సంజూరాథోడ్

ధారూరు: పంటల బీమా చేయించుకుంటేనే నష్టపోయిన పంటలకు పరిహారం అందుతుందని, బీమా చేయించుకోని పంటలు నష్టపోతే రైతులకు పరిహారం రాదని వ్యవసాయ అధికారులు వివరిస్తున్నారు. రబీ పంటలకు అకాల వర్షాలు, గాలులు, వడగండ్ల వానల వల్ల ముప్పు ఉన్నందున రైతులు పంటల బీమా తప్పనిసరిగా చేయించుకోవాలని అధికారులు వివరిస్తున్నారు. గత ఖరీఫ్‌లో చేతికి వచ్చిన వరి పంటకు సుడి దోమ ఆశించి తీవ్రంగా పంట దెబ్బతిని రైతులు నష్టపోయిన విషయాన్ని వారు రైతులకు గుర్తు చేస్తున్నారు.రబీలోనైన రైతులు పంటలకు బీమా చేయించుకోవాలని క్షేత్రస్థాయిలో ఎఈవోలు రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. రబీలో వరి, వేరుశనగ, జొన్న, ఉల్లిగడ్డ పంటలకు ఈనెల 31వ తేదీవరకు బీమా చేయించుకునే అవకాశం ఉంది. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద పంటల బీమా చేయించుకోవచ్చు.

బీమా ప్రీమియం.. పరిహారం

రబీలో వరి పంటకు గ్రామం యూనిట్‌గా తీసుకున్నారు. వరికి ఎకరాకు 435.20 రూపాయలు బీమా ప్రీమియం చెల్లించాలి. పంట నష్టం జరిగితే హెక్టారుకు 72,500 పరిహారం అందు తుంది. వేరుశనగ పంటకు ఎకరాకు 300 రూపా యలు ప్రీమియం చెల్లించాలి. పంట నష్టపరి హారం హెక్టార్‌కు 50 వేల రూపాయలు మంజూరవుతుంది. జొన్నకు ఎకరాకు 165.20 రూపా యలు బీమా ప్రీమి యం చెల్లించాలి. పంట నష్టపోతే హెక్టారుకు 27,500 రూపాయలు పరిహారం అందుతుంది. ఉల్లిగడ్డకు ఎకరా కు 900 రూపాయలు ప్రీమియం చెల్లిస్తే పంట నష్టపోతే హెక్టారుకు రూ. 45,000 పరిహారం అందుతుంది. వర్షాలు పడకపోవటం, కరువు, చీడపీడలు, తెగుల్లు ఆశించటం, నూర్పిడి తర్వాత అకాల వర్షాల వల్ల పంట మునిగిపోవటం వంటి సందర్భాల్లో పంటలు నష్టపోతే రైతులకు నష్ట పరిహారం అందుతుంది.

ఆసక్తి చూపని రైతులు

రబీలో పంటల బీమా చేయించుకునేందుకు రైతులు ఆసక్తి చూపటం లేదు. ఇంతవరకు పైన పేర్కొన్న పంటలకు బీమా చేయంచుకునేందుకు రైతులు ముందుకు రాలేదు. గడువు ముంచుకు వస్తున్నా రైతుల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన కనపడటం లేదని వ్యవసాయ అధికారులు అంటున్నారు.

తప్పనిసరిగా బీమా చేయించుకోవాలి



రబీలో రైతులు తప్పనిసరిగా పంటల బీమా చేయించుకోవాలి. ఈ పంటలకు అకాల వర్షాలు, వడగండ్ల వానలు, గాలుల గండం ఉంటుంది, నిర్ణీత బీమా ప్రీమియంను గడువులోగా చెల్లించి బీమా చేయించుకుంటే పంటలు నష్టపోతే రైతులకు పరిహారం అందుతుంది. బ్యాంకులు, సహకార సంఘాలలో రుణాలు పొందిన రైతులు అక్కడే పంటలకు బీమా చేయించుకోవాలి. ఏపంట సాగు చేస్తే ఆపంటకే బీమా చేయించుకోవాలి. రుణాలు తీసుకోని రైతులు కూడా నేరుగా ప్రీమియం చెల్లించవచ్చని, సందేహాలుంటే రైతులు వ్యవసాయాధికారులను, లేదా టోల్‌ఫ్రీ నంబర్ 1-800-209-5858ను సంప్రదించాలి.

- సంజూ రాథోడ్, ధారూరు ఏఈవో.



భోజనం చేస్తున్న విద్యార్థులు

ఆరోగ్యం.. మన చేతుల్లోనే

మురికి చేతులతోనే భోజనం చేస్తున్న విద్యార్థులు
చిన్నారుల ఆరోగ్యంపై అధికారుల నిర్లక్ష్యం



ప్లేట్లలో నీళ్లు పట్టుకుంటున్న విద్యార్థులు

చేవెళ్ల : పాఠశాలల్లో ప్రవేశపెట్టిన చేతుల పరిశుభ్రత కార్యక్రమం అమలు నామమాత్రంగా మారింది. మన ఆరోగ్యం మన చేతుల్లో ఉందని.. పరిశుభ్రత గురించి పాఠాలు బోధించే ఉపాధ్యాయులే దీన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు. భోజనానికి ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవడంపై విద్యార్థులకు అవగాహన కల్పించడంలో విద్య, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు విఫలమవుతున్నారు. పాఠశాలల్లో సబ్బులు ఏర్పాటు చేయాలనే ఉన్నతాధికారుల ఆదేశాలు పాటించడం లేదన్న ఆరోపనలు వినిపిస్తున్నాయి.

అమలు మాటల్లోనే..

చేవెళ్ల నియోజకవర్గంలోని 90 శాతం పాఠశాలల్లో సబ్బుల జడలేదు. ఇందులో దాదాపుగా 20 వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. పాఠశాలలకు వచ్చే సమయం నుంచి మధ్యాహ్నం భోజనం వరకు వివిధ రకాల వస్తువులను పట్టుకోవడం, మట్టిలో ఆడుకోవడం, తుమ్మడం, దగ్గడం, చేస్తుంటారు. ఇలాంటి సందర్భంలో చేతులను సబ్బుతో కడిగేలా చేయటమే కార్యక్రమం లక్ష్యం. ఈకార్యక్రమ అమలు మాత్రం మాటల వరకే పరిమితమైంది.

పట్టించుకునేదెవరు..?

నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాల్లో 20 వేలమంది విద్యనభ్యసిస్తున్నారు. వీరందరికీ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అందిస్తున్నారు. అయితే విద్యార్థులు భోజనం చేసే ముందు చేతులు శుభ్రం చేసుకునే సమయంలో ఉపాధ్యాయులు దృష్టి సారించకపోవడంతో చేతులు శుభ్రం చేసుకోకుండానే భోజనం చేస్తున్నారు. ఇటీవల చేతుల శుభ్రతపై ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్ చేపట్టినా ఫలితం లేకుండాపోయింది.

పొంచి ఉన్న ప్రమాదం..

అనారోగ్యంతో మృతి చెందుతున్న పిల్లల్లో ఎక్కువ మంది కేవలం శ్వాస సంబంధిత వ్యాధులు, నీళ్ల విరేచనాలే కారణమని వైద్యులు పేర్కొంటున్నారు. వ్యాధుల భారిన పడటానికి చేతులను పరిశుభ్రంగా ఉంచుకోకపోవటమేనని అంటున్నారు. కలుషితమైన నీరు, ఆహారం ద్వారా పచ్చకామెర్లు, కలరా, డయేరియా వ్యాధులు వస్తాయని వైద్యులు పేర్కొంటున్నారు.

ఆ నిధులు ఏమవుతున్నట్లు..

విద్యార్థులకు పరిశుభ్రత నిమిత్తం సర్వశిక్షా అభియాన్ ద్వారా ప్రాథమిక పాఠశాలలకు రూ. 5 వేలు, ఉన్నత పాఠశాలలకు రూ. 10 వేలు చొప్పున కేటాయిస్తున్నారు. ఈ నిధులతో విద్యార్థుల చేతుల పరిశుభ్రతకు సబ్బులు, బకెట్, మగ్గులు, చేతులు తుడుచుకునేందుకు వస్త్రాలు కొనుగోలు చేసి అందుబాటులో ఉంచాలి. కానీ ఏపాఠశాలలో దీనిపై దృష్టి సారించిన దాఖాలాలు లేవు.

అన్ని పాఠశాలల్లో శుభత్ర పాటించాలి



విద్యార్థులు మధ్యాహ్న భోజన సమయంలో చేతులు కడుక్కునే విధంగా ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు చూడాలి. ఇది అన్ని పాఠశాలల్లో పాటించాలి. విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించాలి. పరిశుభ్రత పథకం అమలుపై ఎక్కడైన నిర్లక్ష్యం వహిస్తే వారిపై ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తాం.

- సుజాత, చేవెళ్ల ఎంఈవో

కానరాని 'రైతుబంధు'

అవగాహన కల్పించని అధికారులు
ఆందోళన వ్యక్తం చేస్తున్న అన్నదాతలు



మర్పల్లి వ్యవసాయ కార్యాలయం

మర్పల్లి : వ్యవసాయ మార్కెట్‌లో పంట ఉత్పత్తులను నిల్వ చేసుకునేందుకు మార్కెట్‌కు వచ్చే రైతులు ప్రమాదాల భారిన పడితే ఆదుకునేందుకు ప్రభుత్వం 'రైతుబంధు' పథకాన్ని ప్రవేశ పెట్టింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ఆత్మబంధువుగా అభివర్ణిస్తోంది. ఈ పథకం వల్ల కలిగే లాభాల పట్ల రైతులకు అవగాహన లేక పోవడంతో ఈ పథకాన్ని ఏఒక్కరూ సద్వినియోగం చేసుకోవడం లేదు. కనీసం మండలంలో ఒక్క రైతుకు కూడా వ్యవసాయాధికారులు రైతుబంధు కార్డులు ఇప్పటి వరకు అందజేయ లేదు.పంటను మార్కెట్‌కు తరలించే తరుణంలో రైతులు ప్రమాదాలకు గురవుతున్నా.. ఒక్క రైతును కూడా ఈ పథకం కింద ఆదుకున్న దాఖలాలు లేవు.

పథకంవల్ల కలిగే లాభాలు

మార్కెట్‌లో ధర తక్కువగా ఉన్నప్పుడు ఆ పంటను అమ్ముకొని నష్టపోకుండా కొంత కాలం రైతులు మార్కెట్ గోదాంలో నిల్వ చేసుకునే అవకాశం ఉంటుంది. గోదాంలో పంటను నిల్వ చేసుకున్న తరువాత పంట అంచనాను బట్టి 70 శాతం రైతులకు రుణాలు ఇవ్వాల్సి ఉంటుంది. నిల్వ ఉంచిన పంటకు పూర్తిగా భద్రతతో పాటు బీమా సౌకర్యం ఉంటుంది. పంట 180 రోజులు (ఆరునెలలు) నిల్వ ఉంచుకోవచ్చు. అప్పటికైనా సరైన ధర రాక పోతే రైతులు అభ్యర్థన మేరకు 270 రోజుల వరకు పంట నిల్వ చేసుకునే సౌకర్యం ఉంటుంది. ఈ పంట ద్వారా తీసుకునే రుణాలకు మొత్తం ఆరు నెలల వరకు ఎలాంటి వడ్డీ తీసుకోరు. 181 నుంచి 270 రోజుల వరకు తీసుకున్న రుణంపై 12శాతం వడ్డీ వర్తిస్తుంది.

బీమా పథకం..

రైతుల శ్రేయస్సుకోసం రాష్ట్ర ప్రభుత్వం మార్కెట్ యార్డులకు వచ్చే రైతులకు లైసెన్సు పొందిన హమాలీలకు బీమా పథకం ప్రైవేశపెట్టింది. మార్కెట్ యార్డుకు రైతు తమ పంటను విక్రయించేం దుకు వచ్చే సంఘటనలో ప్రమాదం జరిగితే ఈ బీమా మార్కెట్ కమిటీ ద్వారా చెల్లిస్తారు. ఈ బీమా సౌకర్యం 18 నుంచి 60సంవత్సరాల వయస్సు గల వారికి వర్తిస్తుంది. రైతు ప్రమాదవశాత్తు మరణిస్తే లక్ష రూపాయల వరకు శాశ్వతంగా వైకల్యం కలిగితే రూ. 75 వేలు, పాకిక్షంగా ఉంటే రూ. 25 వేలు మార్కెట్ యార్డు అందజేస్తుంది. కాని రైతులకు ఇలాంటి పథకం ఉందని తెలియక పోవడంతో ఈ పథకాన్ని పూర్తిగా వినియోగించుకోలేక పోతున్నారు. పంటలు చేతికి వచ్చే సమయంలో రైతులకు గ్రామాల వారిగా రైతుబంధు పథకం గురించి అవగాహన కల్పించాల్సి ఉన్నప్పటికీ ఒక్క గ్రామంలో కూడా ఈ పథకంపై అవగాహన కల్పించిన దాఖాలాలు లేవు. రైతులు ఎలాంటి పంటలు వేస్తున్నారు. ఆ పంటను ఎక్కడ, ఎంత ధరకు విక్రయిస్తున్నారో అధికారులు పట్టించుకోక పోవడంతో దళారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. తక్ పట్టీలు కావాలని ప్రశ్నిస్తే రేపు.. మాపు.. అంటూ దాటవేస్తున్నారు. ఇప్పటికైనా రైతు బంధు పథకంపై అవగాహన కల్పించాలని రైతులు కోరుతున్నారు.


మేడిపల్లిలో శిథిలమై కూలుతున్న శశిభూషణ్‌రావు భవనం


గుప్త నిధులకోసం తవ్వకాలు


కంప చెట్లతో నిండిన భవనం

నాడు రాజసం.. నేడు శిథిలం

ఒకప్పుడు శశిభూషన్‌రావు భవనం నుంచే సాగిన ఏకఛత్రాధిపత్యం

నేడు శిథిలమై గుప్తనిధి కోసం తవ్వకాలకు అడ్డగా మారిన వైనం

ఇప్పటికి 20 సార్లు నిధికోసం తవ్వకాలు జరిపిన దుండగులు

యాచారం : ఒకనాడు మేడిపల్లి గ్రామంలో రాజభోగంతో అలరారిన భవనం నుంచి గ్రామపాలన సాగింది. నాడు దొర బయటకెలితే ముందు 15మంది, వెనకాల 15 మంది కాపలాదారులు పాదయాత్ర చేసి ఆయనను కంటికి రెప్పలా కాపాడేవారు. నాడు రాజభోగంతో ఉన్న భవనం నేడు శిథిలమై గుప్తనిధుల కోసం తవ్వకాలకు అడ్డగా మారింది. ఇప్పటికి 20 సార్లు గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిగాయి. ఎవ్వరికి ఎంత నిధి దొరికిందో తెలియని పరిస్థితి. ఇందులో గతంలో ప్రైవేటు పాఠశాల నడిపిన వ్యక్తి ఒకరు గుప్త నిధి కోసం తవ్వుతుండగా పోలీసులకు పట్టుబడ్డాడు. అతనికి భారీగా నిధి లభించిందని గ్రామస్తులు తెలిపారు. గతంలో ఈభవనంలో పాఠశాల నడిపిన వ్యక్తి నేడు ఆంధ్రప్రాంతానికి వెళ్లిపోయారు. గ్రామస్తులను నమ్మించి గుప్త నిధి దోచుకున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని మేడిపల్లి గ్రామంలో కర్ణం దొర శశిభూషణ్‌రావు తండ్రి, తాతలు చెప్పిందే వేదం. వారు మేడిపల్లి గ్రామాన్ని 1945 నుంచి 1975 వరకు పాలించారు. పట్వారి, పటేల్ గిరీలు వీరి ఆధీనంలోనే ఉండేవి. వీరికి గ్రామంలో వందలాది ఎకరాల సాగు భూములుండేవి. నేటికి శషిభూషణ్‌రావు కుటుంబీకులకున్న భూముల రికార్డులు ఇదే బంగ్లాలో చెదలు పట్టిపోతున్నాయి. ఉర్దులో రాసి ఉన్న రికార్డులను బట్టలో కట్టి దాచగా నేడు కిటికి తలుపులు విరిగి మట్టి పడి చెదలు పట్టిపోతున్నాయి. వీరి భూములకు సంబందించిన రికార్డులతో పాటు మేడిపల్లి గ్రామ రికార్డులు 1950 కాలం నాటి రెవెన్యూ రికార్డులున్నట్లు గ్రామస్తులు విశ్వసిస్తున్నారు. రికార్డులుండే గదిలోకి ఒంటరిగా వెళ్లాలంటేనే యువకులు భయపడుతున్నారు. దేవుని గుడి పక్క గదిలో వీరి కుటుంబానికి సంబందించిన రికార్డులున్నాయి. ఇంట్లో 50 గజాల లోతైన చేదబావి ఉంది. బావి మధ్యబాగంలో ఇనుప కమ్మీలున్నాయి. ఇందులో కూడా శషిభూషణ్‌రావు కుటుంబీకులు భారీగా బంగారు, వెండి ఆభరణాలు వేశారని గ్రామస్తులు చెబుతున్నారు. నేడు శిథిలంకాని భవనం పైకప్పులో గబ్బిలాలున్నాయి. నాడు వీరి ఇంటి ముందు చెప్పులు వేసుకొని వెళితే కర్ణం దొర చెప్పులు ధరించిన వారిని కొట్టేవారని గ్రామస్తులు చెప్పారు. వీరు ఒకనాడు జనం చేత వెట్టి చేయించుకున్నారని తెలిసింది. వారు గ్రామం నుంచి ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి చాలా వరకు వీరి భూములన్నీ అమ్ముకున్నారు. యాచారం నుంచి మేడిపల్లి వరకు రహదారి కోసం యాచారంలో ఒకరోజు రోడ్డు శుభ్రపరిచి గ్రామానికి రోడ్డు వేయడం కోసం యాచారం వాసుల నుంచి అనుమతి పొందినట్లు గ్రామస్తులు తెలిపారు. నాడు పేద్దరికంలో ఉన్న దొరల కుటుంబీకులు నేడు అరకొరగా ఉన్న భూములను ఇతర రైతులకు కౌలుకు ఇచ్చి బతుకుతున్నారు. నాడు వారి ముందు ఎదురు మాట్లాడేందుకు సాహసించే వారు లేరని పలువురు గ్రామస్తులు తెలిపారు. శషిభూషణ్‌రావు కుటుంబీకులు నేడు ఇతర దేశాలలో ఉంటున్నారు. వారు ఇక్కడ ఉన్నప్పుడు బంగారు నగలు, వెండి ఆభరణాలు, నిజాం కాలం నాటి డబ్బుల నాణాలు భూమిలో పాతారని నేడు మేడిపల్లిలో జనం చెప్పుకుంటున్నారు. శషిభూషణ్‌రావు కుటుంబీకులు గ్రామం విడిచి వెళ్లినప్పటి నుంచి తరచూ కొంత మంది యువకులు, మంత్రగాళ్ల అండతో ఆభవనంలో గుప్త నిధి కోసం ఇప్పటికీ కనీసం 20 సార్లు తవ్వినట్లు గ్రామస్తులు ఆంధ్రజ్యోతితో చెప్పారు. రెండంతస్తుల భవనం నేడు వానలకు కూలి శిథిలమైంది. ఇంటి కిటికీలను కూడా తవ్వి నిధి కాజేశారని గ్రామస్తులు తెలిపారు. నాడు రాచఠీవితో పాలన సాగించిన ఇల్లు నేడు కూలిపోయింది. భవనంలోపల పలు గదుల తలుపులు, కిటికీలు గుప్తనిధి కోసం వచ్చిన దుండగులు విరగొట్టారు. నేడు గబ్బిలాలతో కిటకిటలాడుతుంది. ఇక ఈ భవనంలో పట్టపగలే సంఘ వ్యతిరేక కార్యకలాపాలు సాగుతున్న ఆనవాళ్లున్నాయి. తాగుబోతులు కూడా యువతులతో జల్సాలు చేసిన ఆనవాళ్లున్నాయి. పలు గదులలో మూడు నాలుగు గజాల లోతు గుంతలు తవ్వి మట్టితో మూసిన ఆనవాళ్లున్నాయి. ఈ శిథిల భవనంలో లక్షలాది రూపాయల విలువైన గుప్త నిధి ఉందని గ్రామస్తులు ప్రగాడంగా నమ్ముతున్నారు. గురువారం ఇదే భవనంలో గుప్త నిధి తవ్వడం కోసం వచ్చిన దుండగులు అడ్డంగా గ్రామస్తులకు చిక్కి కటకటాలు లెక్కిస్తున్నారు. ఈ కేసులో గ్రామానికి చెందిన లిక్కి నర్సింహారెడ్డి ప్రధాన సూత్రదారిగా ఉన్నారు. నేడు నర్సింహారెడ్డి పరారీలో ఉన్నాడు. ఈ భవనంలో నిధి తీసి చాలా మంది లాభపడ్డారని గ్రామస్తులు తెలిపారు. పోలీసులు ఈ భవనంపై నిఘా వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.


భవనంలో భూరికార్డులు

చుట్టూ ముళ్లకంచె వేయాలి

ఈభవనం చుట్టూ ముళ్లకంచె వేయాలని మేడిపల్లి సర్పంచ్ బాషకు సూచించాను. పట్టపగలు సంఘ వ్యతిరేక కార్యకలాపాలపై నిఘా వేసి నిందితులను పట్టుకునేందుకు చర్యలు తీసుకుంటున్నాం. తమ సిబ్బంది గ్రామం వెలితే ఈ భవనంపై నిఘా వేయమని చెబుతాను.



- చంద్రకుమార్, సీఐ యాచారం

పదేళ్లు పంచాయతీ భవనంగా..

మేడిపల్లి గ్రామానికి గ్రామ పంచాయతీ భవనం లేకపోవడంతో ఇదే భవనంలో కొంత కాలం గ్రామపంచాయతీ నడిపారు. నేడు కూడా మేడిపల్లి పంచాయతీకి సంబంధించిన భూ రికార్డులు ఆ భవనంలో ఉన్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వ అధికారులు ఎవరొచ్చినా నేరుగా ఇదే భవనంలోకి వెళ్లి జనాలను పిలిచి సమస్యలు తీర్చేవారు. గ్రామంలో జంట హత్యలు జరిగిన కాలంలో పోలీసులు ఇదే భవనంలో ఉండి శాంతిభద్రతలు పర్యవేక్షించారు.

బిల్లుల జాప్యం.. మరుగుదొడ్లకు శాపం

బిల్లులు సకాలంలో చెల్లించక మరుగు దొడ్ల నిర్మాణంలో ఆలస్యం

జిల్లాలో 1.64 వేల నిర్మాణాల టార్గెట్

పూర్తైనవి కేవలం 67వేలే..

30 గ్రామాల్లోనే 100 శాతం పూర్తి

అనంతగిరి : బిల్లుల చెల్లింపులు ఆలస్యం కావడంతో మరుగుదొడ్ల నిర్మాణంలో తీవ్ర జాప్యం జరుగుతుంది. జిల్లాలో మొత్తం 1,64,861 కుటుంబాలు ఉన్నాయి. ఈ కుటుంబాలలో మరుగుదొడ్లు స్వంతంగా నిర్మించుకున్నవి గతంలో ప్రభుత్వం వివిధ పథకాల కింద నిర్మించినవి మొత్తం 19708 ఉన్నాయి. ప్రభుత్వం స్వచ్ఛభారత్ అభియాన్ కింద జిల్లాలో ఇప్పటివరకు 67,885 మరుగుదొడ్లు నిర్మించారు. దీనిని బట్టి జిల్లాలో సగం శాతం మరుగుదొడ్లు కూడ పూర్తి కాలేదు. మరుగుదొడ్లు నిర్మాణంలో అధికారులపై ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు ఒత్తిడి తీసుకు వస్తున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు వంద శాతం మరుగుదొడ్లు నిర్మాణం పూర్తైన గ్రామాలు 30 మాత్రమే. గత సంవత్సరం స్వచ్ఛభారత్ అభియాన్‌లో 831 కాగా, ఈజీఎస్‌లో 3,275 పూర్తి చేశారు. అదే విధంగా ఎన్‌బీఏ కింద 10,394 నిర్మించారు. కాగా ఈ సంవత్సరం అన్ని గ్రామాల్లో స్వచ్ఛభారత్ అభియాన్ కింద మొత్తం గ్రామాలన్ని పూర్తి చేయడానికి టార్గెట్‌గా పెట్టుకున్నారు. దాదాపు అన్ని గ్రామాల్లో గుంతలు త్రవ్వి రింగులు వేసిన మరుగుదొడ్లు 50 శాతం ఉండగా అదే గ్రామాల్లో మరో 20 శాతం మరుగుదొడ్లు నిర్మించినా బిల్లులు రాకపోవడంతో సాటి లబ్దిదారులు బిల్లులు వస్తాయో లేదోనని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వికారాబాద్ మండల పరిధిలోని మదన్‌పల్లి గ్రామ పంచాయతీలో 150 మరుగుదొడ్లు మంజూరు కాగా సుమారు 20 శాతం మందికి పైగా మరుగుదొడ్లు పూర్తి చేశారు. పూర్తి చేసిన వారికి బిల్లులు రాక పోవడంతో బిల్లులు వస్తాయో లేదోనన్న అనుమానంతో సుమారు 100 మందిదాక గ్రామంలో గుంతలు త్రవ్వి సంగం బిల్లు కోసం వేచి చూస్తున్నారు. కాగా, గత మూడు నెలల క్రితం వరకు మరుగుదొడ్డి నిర్మించుకునేందుకు ప్రభుత్వం ఇచ్చే రూ.12 వేలలో గుంత త్రవ్వి రింగులు వేయగానే రూ.6వేలు లబ్దిదారుని ఖాతాలో వేసేవారు. కాని గుంతలు త్రవ్వి రింగులు వేసినా ఇప్పటి వరకు డబ్బులు రాకపోవడం అదే విదంగా మరుగుదొడ్లు నిర్మాణం పూర్తి అయిన తరువాత కూడ బిల్లులు చెల్లించక పోవడంతో గ్రామాల్లో బిల్లుల విషయంలో అనుమానాలు రేకెత్తుతున్నాయి.

డబ్బు చెల్లించడం లేదు..



మరుగు దొడ్లు నిర్మించి రెండు నెలలు పూర్తైనా బిల్లులు చెల్లించడం లేదు. గ్రామంలో చాల మంది బిల్లులు చెల్లిస్తారో లేదో తెలియక గుంతలు త్రవ్వి వదిలేశారు. ఎక్కడ చూసినా గుంతలే కనిపిస్తున్నాయి. సుమారు వంతమందికి పైగా గుంతలు త్రవ్వి వదిలేశారు. బిల్లులు వచ్చే వరకు ఎవరూ నిర్మాణాలు ప్రారంభించేలాలేరు.

- సుల్తాన, మదన్‌పల్లి

ప్రతీ నెలా చెల్లిస్తున్నాం..



ప్రతీ నెలా లబ్దిదారులకు డబ్బులు చెల్లించడం జరుగుతుంది. వందశాతం మరుగుదొడ్లు పూర్తి చేసేందుకు కొన్ని గ్రామాలను ఎంచుకున్నాం. శనివారం వికారాబాద్ మండల పరిధిలోని కొటాల గూడ గ్రామాన్ని సందర్శించాం. ఇంటింటికి తిరిగి మరుగుదొడ్లను పరిశీలించాము. ఈ నెలాఖరులో ఇంకొన్ని గ్రామాలను 100 శాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తైన గ్రామాలుగా ప్రకటించడం జురుగుతుంది.

- లక్ష్మి, స్వచ్ఛభారత్ జిల్లా కోఆర్డినేటర్


బిల్లులు చెల్లించక మధ్యలో ఆగిన నిర్మాణాన్ని చూపుతున్న లబ్ధిదారుడు


ప్రపంచంలో ఎత్తయిన జలపాతం?

భూమి - ఆవరణాలు

1. 1492లో భారతదేశానికి చేరాలని బయలు దేరిన కొలంబస్‌ది ఏ దేశం?
   ఎ) స్పెయిన్ బి) పోర్చుగల్
   సి) ఇంగ్లండ్ డి) ఇటలీ
2. ఐరోపా నుంచి పశ్చిమ దిశగా బయలుదేరిన కొలంబస్ ఏ దీవులకు చేరుకున్నాడు?
   ఎ) ఇండోనేషియా బి) ఫిలిప్పీన్స్
   సి) కరేబియన్ డి) జపాన్
3. భూమి ఎటువైపు భ్రమణం చేస్తుంది?
   ఎ) పడమర నుంచి తూర్పునకు
   బి) తూర్పు నుంచి పడమరకు
   సి) ఉత్తరం నుంచి పశ్చిమానికి
   డి) దక్షిణం నుంచి ఉత్తరానికి
4. ఉత్తర, దక్షిణ ధృవాల ద్వారా భూమి మధ్యగా గీసిన ఊహా రేఖను ఏమంటారు?
   ఎ) కక్ష్య బి) అక్షం
   సి) భూ నాభి డి) భూమధ్య రేఖ
5. 180^0 తూర్పు, పశ్చిమ రేఖాంశానికి మరోపేరు?
   ఎ) గ్రీనిచ్ రేఖాంశం బి) 0^0 రేఖాంశం
   సి) అంతర్జాతీయ దినరేఖ డి) భూమధ్య రేఖ
6. వీటిలో భూమిని సమాన అర్ధగోళాలు చేసేది?
   ఎ) గ్రీనిచ్ రేఖ బి) భూమధ్య రేఖ
   సి) అంతర్జాతీయ దిన రేఖ డి) 0^0 రేఖాంశం
7. 'లాటిట్యూడ్' అనే పదం ఏ భాష నుంచి వచ్చింది?
   ఎ) లాటిన్ బి) గ్రీక్
   సి) రోమన్ డి) అరబిక్
8. లాటిట్యూడ్ అంటే అర్థం?
   ఎ) పొడవు బి) నిలువు
   సి) దూరం డి) వెడల్పు
9. Hemisphereలో Hemi అంటే అర్థం?
   ఎ) అక్షాంశం బి) రేఖాంశం
   సి) సగభాగం డి) పావు భాగం
10. అక్షాంశాల్లో పొడవు అనే పదానికి సమాన అర్థం ఇచ్చే పదం?
    ఎ) లాటిట్యూడ్ బి) లాటిట్యూడో
    సి) లాంగిట్యూడ్ డి) మెరిడియన్
11. వీటిలో రేఖాంశాలకు సంబంధించి సరికానిది?
    ఎ) ఇవి పూర్తి వృత్తాలు కావు
    బి) ప్రతి రేఖాంశం ప్రతి అక్షాంశాన్ని ఛేదిస్తుంది
    సి) మొత్తం రేఖాంశాలు 180
    డి) లండన్‌లోని గ్రీన్‌విచ్ రేఖాంశాన్ని 0^0 రేఖాంశం అంటారు
12. వీటిలో అక్షాంశాలకు సంబంధించి సరికానిది?
    ఎ) ఇవి సమాంతర వృత్తాలు
    బి) ధృవాల వైపునకు వెళ్తున్న కొద్దీ చిన్నవిగా అవుతాయి
    సి) వీటి సంఖ్య 180
    డి) భూమధ్య రేఖకు ఉత్తర ధృవానికి మధ్య భాగాన్ని దక్షిణార్ధగోళం అంటారు
13. యాంటి మెరిడియన్ అంటే?
    ఎ) 180^0 రేఖాంశం బి) 90^0 అక్షాంశం
    సి) 60^0 అక్షాంశం డి) 0^0 రేఖాంశం
14. భూమి ఒక డిగ్రీ మేర కదలడానికి ఎంత సమయం పడుతుంది?
    ఎ) 15 ని. బి) 30ని. సి) 1ని. డి) 4ని
15. మధ్యాహ్న రేఖలు అని వేటిని అంటారు?
    ఎ) అక్షాంశాలు బి) రేఖాంశాలు
    సి) ఆయన రేఖలు డి) ధృవాలు
16. గ్రీనిచ్ కంటే భారత కాలమానం?
    ఎ) 5.30 గం. ముందు బి) 5.30 గంట వెనక
    సి) 3.30గం. ముందు డి) 3.30 గంట వెనక
17. సముద్ర ప్రవాహాలు ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి ప్రవహించడాన్ని ఏమంటారు?
    ఎ) పోటు పాటులు బి) ప్రవాహాలు
    సి) తరంగాలు డి) పైవేవీ కావు
18. సముద్ర ఉపరితల నీటి మట్టం హెచ్చు, తగ్గులను ఏమంటారు?
    ఎ) పోటు పాటు బి) ప్రవాహాలు
    సి) తరంగాలు డి) అలలు
19. సముద్రంలో నీటి మట్టం ప్రతి రోజూ పెరగడాన్ని, తగ్గడాన్ని ఏమంటారు?
    ఎ) పోటు పాటు బి) ప్రవాహాలు
    సి) తరంగాలు డి) అలలు
20. 'లితో' అంటే గ్రీక్ భాషలో అర్థం?
    ఎ) బంతి బి) రాయి సి) నీరు డి) ఆవిరి
21. 'అట్మాస్ఫియర్'లో అట్మాస్ అనే గ్రీక్ పదానికి అర్థం?
    ఎ) ప్రాణ వాయువు బి) నత్రజని
    సి) జీవం డి) నీటి ఆవిరి
22. మధ్యధరా సముద్ర దీప స్తంభం అని ఏ అగ్ని పర్వతాన్ని అంటారు?
    ఎ) మౌంట్ పీలే బి) ఫుజియమా
    సి) స్ట్రాంబోలి డి) ఏదీ కాదు
23. 'కిలిమంజారో' అగ్ని పర్వతం ఏ దేశంలో ఉంది?
    ఎ) జపాన్ బి) ఇటలీ
    సి) ఈక్వెడార్ డి) టాంజానియా
24. వీటిలో భారతదేశంలోని అగ్ని పర్వతం?
    ఎ) నార్కొండం బి) మౌంట్ వెసువియస్
    సి) మాయన్ డి) కోటోపాక్సి

టిఆర్‌టి - 2017

సోషల్ స్టడీస్ కంటెంట్



25. సజీవంగా ఉన్న 3/4వ వంతు అగ్ని పర్వతాలు ఏ మహా సముద్ర అంచున ఉన్నాయి?
    ఎ) హిందూ బి) అట్లాంటిక్
    సి) ఆర్కిటిక్ డి) పసిఫిక్
26. ఉష్ణోగ్రతల్లో మార్పుల వల్ల శిలలు బలహీనమై, పగిలిపోయే ప్రక్రియను ఏమంటారు?
    ఎ) క్రమక్షయం బి) రవాణా
    సి) శిలాశైథిల్యం డి) నిక్షేపణ
27. గాలి, నీటి శక్తుల కారణంగా భూమి ఉపరితలంపై పొరలు కొట్టుకుపోవడాన్ని ఏమంటారు?
    ఎ) క్రమక్షయం బి) రవాణా
    సి) శిలా శైథిల్యం డి) నిక్షేపణ
28. కొలొరాడో నది ప్రత్యేకత?
    ఎ) యూరప్‌లో అతి పెద్దనది
    బి) అతిపెద్ద జలపాతాన్ని కలిగి ఉంది
    సి) అతి పెద్ద అగాధ ధరిని కలిగి ఉంది
    డి) ఏడారి ప్రాంతంలో ప్రవహించేది
29. గోదావరి నదిపై బైసన్ గార్జ్ ఎక్కడుంది?
    ఎ) రాజమండ్రి బి) పాపికొండలు
    సి) బాసర డి) కందకుర్తి
30. నదులు V ఆకారం లోయను ఎక్కడ ఏర్పాటు చేస్తాయి?
    ఎ) పర్వత ప్రాంతాల్లో బి) మైదాన ప్రాంతాల్లో
    సి) సముద్ర తీరాల్లో డి) పైవేవీ కావు
31. ప్రపంచంలో ఎత్తయిన జలపాతం?
    ఎ) నయాగరా బి) ఏంజెల్
    సి) టుగెలా డి) జోగ్
32. ఏంజెల్ జలపాతం ఏ నదిపై ఉంది?
    ఎ) చురుణ్ బి) అమెజాన్
    సి) ఓల్గా డి) నైలు
33. భారతదేశంలో ఎత్తయిన జోగ్ జలపాతం ఏ నదిపై ఉంది?
    ఎ) మహానది బి) దామోదర్
    సి) శబర్మతి డి) శరావతి
34. వీటిలో ప్రపంచంలో అతిపెద్ద డెల్టాను కలిగి ఉన్న నది?
    ఎ) గంగా బి) సింధూ
    సి) గోదావరి డి) కృష్ణా
35. U ఆకారపు లోయలను ఏర్పాటు చేసేవి?
    ఎ) నదులు బి) సముద్రాలు
    సి) గాలులు డి) హిమానీ నదాలు
36. ట్రోపో ఆవరణం సగటు ఎత్తు ఎన్ని కి.మీ.?
    ఎ) 8 బి) 10 సి) 13) డి) 18
37. ట్రోపో ఆవరణం ఎత్తు ఎక్కువగా ఎక్కడ ఉంటుంది?
    ఎ) భూమధ్య రేఖ బి) ధృవాలు
    సి) ఆయన రేఖలు డి) పైవన్నీ
38. నీటి బిందువులు, బాష్పీభవనం, అవపాతం ఏ పొరలో కనిపిస్తాయి?
    ఎ) ట్రోపో బి) స్ట్రాటో సి) థర్మో డి) మిసో
39. అన్నిటి కంటే పైన ఉండే ఆవరణం?
    ఎ) స్ట్రాటో బి) మిసో సి) థర్మో డి) ఎక్సో
40. ఓజోన్ పొర ఏ ఆవరణంలో ఉంటుంది?
    ఎ) ట్రోపో బి) స్ట్రాటో సి) థర్మో డి) మిసో
41. అయానో ఆవరణం అని దేనికి పేరు?
    ఎ) మిసో బి) థర్మో సి) ఎక్సో డి) స్ట్రాటో
42. వీటిలో ఎత్తుకు వెళ్తున్న కొద్దీ ఉష్ణోగ్రత తగ్గే ఆవరణం?
    ఎ) స్ట్రాటో బి) మిసో సి) థర్మో డి) ట్రోపో
43. 'సాధారణ క్షీణతక్రమం' అంటే?
    ఎ) పైకి వెళ్తున్న కొద్దీ ఉష్ణోగ్రత తగ్గడం
    బి) వాతావరణ పీడనం క్రమంగా క్షీణించడం
    సి) గాలిలో నీటి ఆవిరి శాతం తగ్గడం
    డి) ఉష్ణోగ్రలు వేగంగా తగ్గడం
44. వీటిలో సమశీతోష్ణ మండలాల్లో వీచే పవనాలు?
    ఎ) వ్యాపార పవనలు బి) పశ్చిమ పవనాలు
    సి) ధృవ పవనాలు డి) ఆగ్నేయ పవనాలు
45. 'మౌసమ్' అనే పదం ఏ భాష నుంచి వచ్చింది?
    ఎ) హిందీ బి) గ్రీక్ సి) అరబిక్ డి) దోమన్
46. 'చినూడ్' అనే పదానికి అర్థం?
    ఎ) భారీ వర్షం బి) మంచును తినేది
    సి) మంచు తుపాను డి) వడగాలులు
47. ఆల్ప్స్ పర్వతాల మీదుగా వీచే ఉష్ణ పవనం?
    ఎ) చినూక్ బి) ఫోన్ సి) లూ డి) ఫ్యూనా
48. భారతదేశంలో మే-జూన్ నెలల్లో వీచే పవనాలు?
    ఎ) పాంపెరొ బి) ఫ్యూనా సి) చినూక్ డి) లూ
49. బాగా ఎత్తులో ఉన్న మేఘాలను ఏమని పిలుస్తారు?
    ఎ) సిర్రస్ బి) క్యుములస్
    సి) నింబస్ డి) స్ట్రాటస్
50. ఒరోజెనిక్ వర్షపాతం అని దేనిని అంటారు?
    ఎ) సంవాహన వర్షపాతం బి) పర్వతీయ వర్షపాతం
    సి) చక్రవాత వర్షపాతం డి) పైవేవీ కావు
51. సైక్లోన్ అనే ఇంగ్లీష్ పదానికి మూలమైన గ్రీక్ పదం 'కైక్లోన్' అంటే అర్థం?
    ఎ) తుఫాను
    బి) చక్రీయ వర్షపాతం
    సి) తిరుగుతున్న
    డి) భారీ వర్షం
52. వాతావరణంలో అదృశ్యంగా ఉన్న నీటి ఆవిరిని ఏమంటారు?
    ఎ) ద్రవీభవనం
    బి) బాష్పీభవనం
    సి) ఆర్ద్రత
    డి) అవపాతం



నూతిపల్లి బాలరాజ్
స్కూల్ అసిస్టెంట్

53. అవపాతం ఏ రూపంలో ఉంటుంది?
    ఎ) వర్షం బి) మంచు
    సి) తుషారం, వడగండ్లు డి) పైవన్నీ
54. గాలి వేగాన్ని కొలిచే పరికరం?
    ఎ) హైగ్రో మీటర్ బి) అనిమో మీటర్
    సి) స్పీడో మీటర్ డి) భారమితి
55. ఆక్స్‌భౌ సరస్సులు వేటి ద్వారా ఏర్పడతాయి?
    ఎ) గాలి ప్రవాహాలు బి) క్రమక్షయం
    సి) నదీ ప్రవాహాలు డి) సముద్ర ప్రవాహాలు
56. జెట్ విమానాలు ఎగరడానికి అనుకూలమైన పొర?
    ఎ) ట్రోపో ఆవరణం బి) స్ట్రాటో ఆవరణం
    సి) మిసో ఆవరణం డి) థర్మో ఆవరణం
57. పశువులకిచ్చే ఔషధాల్లో డైక్లోఫినాక్‌ను వాడటం వల్ల అంతరించే స్థితికి చేరిన జాతి?
    ఎ) పిచుకలు బి) రాబందులు
    సి) చిరుతలు డి) పైవన్నీ
58. క్యోటో ప్రోటోకాల్ తీర్మానం చేసిన సంవత్సరం?
    ఎ) 1995 బి) 1997 సి) 2000 డి) 2002
59. క్యోటో ప్రోటోకాల్ ప్రకారం హరిత గృహ వాయువును ఎంత శాతం కంటే తక్కువ చేయాలని తీర్మానించారు?
    ఎ) 2 బి) 3.7 సి) 5.2 డి) 6.4
60. ఏ గడ్డి భూములను యురేషియాలో 'స్టెప్పీలు' అంటారు?
    ఎ) ఉష్ణమండల బి) సమశీతోష్ణ మండల
    సి) టండ్రా డి) పైవేవీ కావు

Answers

1) డి	13) ఎ	25)డి	37) ఎ	49) ఎ
2) సి	14) డి	26)సి	38) ఎ	50) బి
3) ఎ	15) బి	27)ఎ	39) డి	51) సి
4) బి	16) ఎ	28)సి	40) బి	52) సి
5) సి	17) బి	29)బి	41) బి	53) డి
6) బి	18) సి	30)ఎ	42) డి	54) బి
7) ఎ	19) ఎ	31) బి	43) ఎ	55) సి
8) డి	20) బి	32) ఎ	44) బి	56) బి
9) సి	21) డి	33) డి	45) సి	57) బి
10)సి	22) సి	34) ఎ	46) బి	58) బి
11) సి	23) డి	35) డి	47) బి	59) సి
12) డి	24) ఎ	36) సి	48) డి	60) బి

స్కాలర్‌షిప్స్

న్యూఢిల్లీలోని సెంటర్ ఫర్ కల్చరల్ రీసోర్సెస్ & ట్రైనింగ్ స్కాలర్‌షిప్స్ కోసం దరఖాస్తులు కోరుతోంది.

కల్చరల్ టాలెంట్ సెర్చ్ స్కాలర్‌షిప్ స్కీమ్-2018

స్కాలర్‌షిప్స్ సంఖ్య: 650

జనరల్ స్కాలర్‌షిప్స్: 375, ట్రెడిషనల్ ఆర్టిస్ట్ ఫ్యామిలీస్: 125, ట్రైబల్ కల్చర్/ ఎస్టీ స్టూడెంట్స్: 100, డిఫరెంట్లీ ఏబుల్డ్: 20, క్రియేటివ్ రైటింగ్/లిటరసీ ఆర్ట్స్: 30

స్కాలర్‌షిప్: సంవత్సరానికి రూ.3,600. ప్రత్యేక శిక్షణ ట్యూషన్ ఫీజుల కింద సంవత్సరానికి రూ.9,000 రీయింబర్స్ చేసుకోవచ్చు.

విభాగాలు: మ్యూజిక్, డాన్స్, డ్రామా, పెయింటింగ్, స్కల్పచర్, క్రాఫ్ట్స్, లిటరరీ ఆర్ట్స్ ....

